

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 16, ఆగష్టు 2024 | 16 పేజీలు


## ములుగులో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



6లో..

# అక్రమానికి అడ్డాలివే..




2 లో..

- వార్తా నిఘాలో వెలుగుచూసిన గుట్కా డంపులు
- చీకటి వ్యాపారమంతా ఈ మూడిళ్ళ నుండే
- అందరికీ తెలిసినా అటు కన్నెత్తి చూడరు.
- కనుసైగలతోనే శాసిస్తున్న గుట్కా మాఫియా డాన్‌లు




**వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త :**
వరంగల్ మహానగర కీర్తిని మంటగలుపుతున్న గుట్కా మాఫియాపై గత నాలుగురోజులుగా వరుస కథనాలు ప్రచురిస్తున్న వార్త మరో అడుగు ముందుకేసింది. అక్రమ వ్యాపారానికి అడ్డాలుగా ఉన్న గుట్కా డంపు కేంద్రాలను గుర్తించింది. రామన్నపేట ఏరియాలో పోలీస్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న ఓ అపార్టుమెంట్ నుండి వరంగల్ జిల్లావ్యాప్తంగా గుట్కా రవాణా జరుగుతోంది. ఇండ్ల నడమే ఇంత యథేచ్ఛగా సాగుతున్న నిషేధిత గుట్కా వ్యాపారాన్ని కట్టడి చేయలేకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. వరంగల్ జిల్లాలో ప్రభుత్వ నిషేధిత టొబాకో ప్రొడక్ట్స్ అమ్మాలన్నా కొనాలన్నా ఆయన నంబర్ వన్, ఆయన పేరు చెబితే చిన్న వ్యాపారస్తులకు హడల్.

# శీలావతి మత్తులో యువత





**ములుగు క్రైమ్, ప్రభాతవార్త :**
వినటానికి శీలావతి అనేపేరు గమ్మత్తుగా ఉన్నా ఆ గంజాయి మత్తులోనే యువత మగ్గుతున్నారు. జిల్లాలో పోలీసుల కళ్ళు కప్పి గంజాయి విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయని వినబడుతుంది. ఆంధ్ర - ఒడిశా (ఏవోబీ) లో దొరికే శీలావతి పేరు కలిగిన గంజాయికి ప్రస్తుతం డిమాండ్ ఎక్కువగా ఉంది.

2లో...

**గంజాయి మత్తులో జోగుతున్న యువత**

**మత్తుకు బానిసలు అవుతున్న గిరిజనంపై ఐటిడిఏ కి పట్టింపు లేదా...?**

**జిల్లా సరిహద్దులలో పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలంటూ ఉన్న ప్రజలు...**

### మేకిన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా
## నినాదంతో ముందుకు



2లో..





ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న
**రామకృష్ణ** ఎంపిఓ గారికి
**అభినందనలతో**
చిట్యాల మండల పంచాయతీ కార్యదర్శులు

వేణు అందుకుతండా, స్వప్న బావుసింగ్ పల్లి, రవి చిట్యాల, నవ్య శ్రీ దూత్ పల్లి, రమాదేవి గోపాలపూర్, రవీందర్ గిద్దెముత్తారం, శ్రీనివాస్ జూకల్, పవన్ కాల్వపల్లి, చైన్ పాక, విష్ణు నైన్ పాక, మానస జడల్ పేట, నరేష్ వరికోల్ పల్లి, శ్రావణి కొత్తపేట్, వినోద్ ఒడితల, రమ్య పాశిగడ్డ తండా, శ్రీకాంత్ లక్ష్మిపూర్ తండా, హజ్రా బేగం కైలాపూర్, సునంద రెడ్డి సి ఆర్ పల్లి, రాజేష్ తిరుమలాపూర్, దేవేందర్ వై ఆర్ పల్లి, సుచరిత నవాబు పేట, శివ గుంటూరుపల్లి, మహేష్ చల్లగరిగా, మహేష్ ముచినిపర్తి, సాదిక్ వెంచారామి

# అక్రమానికి అడ్డాలివే...



మొదటి పేజీ తరువాయి

తగ్గేది లేదు అన్నట్టు పోలీస్‌లను ఎంతకైనా కొనేస్తాడు అట. ఆయన పేరే రింగ్ మేకర్ కృష్ణుడు. ఆయన కృష్ణ వేణుగానం ముందు ఎవరైనా పడిపోవాల్సిందే. వరంగల్ జిల్లా కేంద్రంగా టొబాకో ప్రొడక్ట్స్ సాఫీగా యదేచ్ఛగా సాగుతున్నాయి అంటే ఆయన దయే. ఎవరికి ఎంత ముట్టచెప్పాలో, ఎవరికీ ఏమి మాయ చేయాలో తెలిసిన జ్ఞాని... ఆయన కింద ముగ్గురు భటులు ఉంటారు. ఆ భటులు సరుకు ఎలా డంప చేయాలో ఎక్కడ చేయాలి. ఎవరికి అమ్మాలి, డబ్బులు ఎలా తీసుకోవాలి, ఎంత తీసుకోవాలి లో ఆరి తేరిన వారు. ఈ కృష్ణుడు మాత్రం తన వ్యాపార సామ్రాజ్యాన్ని పెంచుకుంటూ అందులోకి ఎవరిని రానీయకుండా పోలీస్‌లను ముడుపులు ఇస్తు వరంగల్ మహా నగరాన్ని ఏలుతున్నాడు. వరంగల్ కేంద్రంగా డ్రగ్స్ విక్రయాలపై గత 3 రోజులుగా వరుస కథనాలు వస్తున్నా పోలీస్‌లో చలనం లేదు. అదేవిధంగా కృష్ణుడికి భయం లేదు. యదేచ్ఛగా వ్యాపారం చేస్తున్నాడు. ఇదే సమయంలో "వార్త" ఒక్క అడుగు ముందుకు వేసి అస్సలు వ్యాపారం చేసే అడ్డాలు కనిపెట్టే ప్రయత్నంచేసింది. ఆడంప్‌లో రాత్రికి రాత్రి సరుకు రావడం అదే రాత్రి అమ్మడం జరుగుతుంది. రోజుకు లక్షల్లో వ్యాపారం.

**1. రామన్నపేట ప్రాంతం :**

వరంగల్ జిల్లా కేంద్రంగా రామన్నపేటలో వ్యాపారం అంత హోల్ సేల్‌గా చేస్తారు. ఒక అపార్ట్‌మెంట్‌లో అదే అపార్ట్‌మెంట్ ఎదురు సందులో ఒక చిన్న ఇంట్లో రెండు చోట్ల దర్జాగా సరుకు అమ్ముతున్నారు. ఈ ప్రాంతం ఇంటెజార్ గంజ్ పోలీస్ స్టేషన్‌కు అతి సమీపంగా ఉండడం విశేషం. ఇక్కడి నుండే కృష్ణుడు మొత్తం చక్రం తిప్పుతున్నారు.

**2. పున్నవారి వీధి :**

పున్నవారి వీధిలో ఇంటెజార్ గంజ్ పోలీస్ స్టేషన్‌కు ఎదురు సందులో ఒకరేమో వేణుగానమై, మరొకరు గబ్బర్ సింగ్ సినిమా లెక్క చాలా దర్జాగా సరుకు అమ్ముతున్నారు. సదరు కృష్ణుడు వరంగల్ కేంద్రంగా నెక్కొండ, మహబూబాబాద్, కేసముద్రం, ఈల్లందా, పట్టణాల్లో కేంద్రాలుగా పెట్టి టొబాకో ప్రొడక్ట్స్ అమ్ముతున్నారు. ఇదంతా వరంగల్ సామాన్య ప్రజలు గ్రహించి నిషేధిత టొబాకో ప్రొడక్ట్స్ అమ్మే వారి భరతం పట్టాలని కోరుకుంటున్నారు.



# శీలావతి మత్తులో యువత

మొదటి పేజీ తరువాయి

దీంతో అక్రమార్కులు దీన్ని వివిధ మార్గాల ద్వారా చాకచక్యంగా సరిహద్దులు దాటిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం ఉంది. ఒడిశా నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మీదుగా భద్రాద్రి కొత్తగూడెం దాటుకుని అక్రమంగా ములుగు జిల్లాలోకి తీసుకొస్తున్నారని తెలుస్తోంది. పోలీసులు గంజాయి అక్రమ దందాపై ఉక్కుపాదం మోపుతున్నా... అది నామమాత్రమే అవుతుంది. అధికారుల కళ్ళు కప్పి గంజాయి విక్రయ ముఠా కిలోల కొద్ది తీసుకొచ్చి స్థానిక యువతకి అంటగడుతున్నారు.

**శీలావతికే డిమాండ్ :**

శీలావతి అనేది అధిక ఘాటు కలిగిన గంజాయి రకం.. అధిక మత్తు కలిగి ఉండడం దీని యొక్క ప్రత్యేకం. దీని ఆకులు ఉండలు కట్టి ఉంటాయి. గంజాయి వ్యసనపరులు మత్తుకోసం దీన్ని సిగరెట్లలో పెట్టుకుని పీలుస్తారు. శీలావతి రకం గంజాయి ఆకు వాసన చూసినా మత్తు కలిగిస్తుంది. ఇదొక గ్రాము మిగిలిన రకాలైన పది గ్రాములకు సమానం అని గంజాయిపై అవగాహన ఉన్న వాళ్ళు చెబుతారని సమాచారం. గంజాయి అక్రమ రవాణాకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దులు దాటితే సరిపోతుంది. తేలికగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం, మణుగూరు మీదుగా ములుగు జిల్లా, మంగపేట మండల సరిహద్దులో ఉన్న బ్రాహ్మణపల్లి చెక్‌పోస్ట్ దాటి ఏటూరునాగారం మార్గంలో పట్టుబడకపోతే గంజాయి స్వర్గర్ల పంట పండినట్టే అంతేకాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం, చర్ల నుంచి ములుగు జిల్లా వెంకటాపురం ప్రాంతాల మీదుగా పూసూరు బ్రిడ్జి మీద నుండి ఏటూరునాగారం సరిహద్దుల మీదుగా వరంగల్, హైదరాబాద్ కేంద్రాలకు రవాణాకు మార్గం సుగమం చేసుకుంటున్నారు. ఈ మార్గం ద్వారా ప్రయాణిస్తు హైదరాబాద్, మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలకు కూడా కార్లు, ద్విచక్ర వాహనాల ద్వారా తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. పోలీసులు నిఘాపై రెక్కీ నిర్వహిస్తూ రూటు మార్చుతూ రవాణా చేస్తున్నారు.

**యువకులే కొరియర్లుగా...**

ఆంధ్రనుంచి గంజాయి తీసుకొస్తున్న వారిలో ఎక్కువగా యువకులే ఉంటున్నారు. గంజాయిని గ్రాముల్లో ప్యాకింగ్ చేసి ఒక్కొదాన్ని రూ. 150 నుండి 250 లకు విక్రయిస్తున్నారు. ఇటీవల కాలంలో పల్లెల్లోనూ గంజాయి వ్యసనపరులు పెరుగుతున్నారు. సిగరెట్లలోని పొగాకును తొలగించిఅందులో గంజాయిని పెట్టి తాగుతున్నారు. కొన్ని చోట్ల అలాంటి సిగరేట్లను కూడా రూ.150 చొప్పున అమ్ముతున్నారు. గంజాయి కట్టడికి నిఘావ్యవస్థను విస్తృతం చేశామని పోలీసులు చెబుతున్నా ఫలితం ఉండడం లేదని ప్రజలు అంటున్నారు. జనవరి నెల నుండి గడిచిన జులై నెల చివరి వరకు ములుగు జిల్లా వ్యాప్తంగా సుమారు 24 కేజీల గంజాయి పట్టుబడింది. దీని ధర 6 లక్షల వరకు ఉంటుందని అంచనా. ఉమ్మడి జిల్లాలోని సరిహద్దుల్లో తనిఖీ కేంద్రాల ఏర్పాటుచేసి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ప్రజలు పోలీస్ శాఖను కోరుతున్నారు.ములుగు జిల్లా సరిహద్దులతో అనుసంధానమై ఉన్న అంతర్ జిల్లా సరిహద్దులలో విస్తృతంగా తనిఖీలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ములుగు జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం ఏటూరునాగారం, పసర ప్రాంతాల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో తనిఖీ కేంద్రాలు ఉన్నా అక్కడ ప్రతి వాహనాన్ని తనిఖీలు చేయలేని పరిస్థితులు ఉన్నాయి. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న రహదారులలో తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రతి కేంద్రం వద్ద పోలీసుల నిఘా ఉండేలా చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**పెడదోవ పడుతున్న గిరిజన యువతపై పట్టింపు లేని ఐటీడీఏ..?**

చెంతనే ఐటీడీఏ ఉన్న పెడదోవ పడుతున్న గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా నిర్ణయాలు తీసుకోకపోవడం ఐటీడీఏ నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. అనతి కాలంలోనే అక్రమంగా డబ్బు సంపాదించవచ్చనే గంజాయి విక్రయదారుల మాయమాటలు నమ్మి స్థానిక ఆదివాసి యువకులు కొందరు గంజాయి మత్తులో పడి తమ బంగారు భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా గిరిజన యువతే అధికం టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతున్న వేళవాట్సాప్‌లలో గ్రూపులుగా ఏర్పాడి గంజాయి మత్తుకు బానిసలు అవుతున్నారని సమాచారం. ఉపాధి లేక తప్పుడు మార్గాలను అన్వేషిస్తున్నారని వినికిడి. 78 వసంతాల స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న వేళ గంజాయి ఉక్కు పాదం మోపి మన్యం ప్రాంతంలో గిరిజన యువతను ఉపాధి బాట పట్టించే బాధ్యతపై ఐటీడీఏ పాలకవర్గం తక్షణ కార్యాచరణతో ముందుకు కదలక పోతే మత్తుకు బానిసలవుతున్న గిరిజన యువత భవిష్యత్తు మరింత ప్రమాదకర పరిస్థితుల్లో పడే పెనుప్రమాదం ఉందని విజ్ఞులైన మేధావులు అంటున్నారు.

# మేకిన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదంతో ముందుకు







**భూపాలపల్లి, ఆగస్టు15, ప్రభాతవార్త**

మేకిన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదంతో సింగరేణి సంస్థ ముందుకు వెళుతుందని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీభ్‌హుస్సేన్ అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ పతాకాను జీఎం ఆవిష్కరించిన అనంతరం విశిష్ట సేవలను అందించిన ఉద్యోగులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం సుభాస్‌కాలనీ గ్రౌండ్‌లో జరిగిన సమావేశంలో భారత్ స్కౌట్ అండ్ గైడ్స్, పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్‌ను స్వీకరించారు. అనంతరం జీఎం సయ్యద్ హబీభ్‌హుస్సేన్ మాట్లాడుతూ 134 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థలో వివిధ దశల్లో చేపట్టిన పలు సంస్కరణల మూలంగా 1990 నుండి ఒక మలుపు కాగా, తెలంగాణ రాష్ట్రం రాష్ట్రం ఏర్పడిన తదుపరి ప్రతి ఏటా ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుకోవటంతో పాటు నూతన ప్రాజెక్టులను చేపడుతూ, సంక్షేమ కార్యక్రమాల అమలులో గణనీయమైన అభివృద్ధి సాధిస్తూ జాతీయ, అంతర్జాతీయ అవార్డులను కైవసం చేసుకుంటూ దేశంలోని ఇతర ప్రభుత్వరంగ సంస్థలకు మార్గదర్శకంగా సింగరేణి నిలవటం మనందరికి గర్వకారణమన్నారు. సింగరేణి సంస్థ సీఎండీ బలరాం నేతృత్వంలో సింగరేణి డైరెక్టర్ల పర్యవేక్షణలో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి దిశగా పయనిస్తూ ప్రతి ఏటా ఆశించిన ఫలితాలు సాధిస్తూ లక్ష్య సాధన దిశగా పయనిస్తున్నామన్నారు. బొగ్గు ఉత్పత్తితో పాటు థర్మల్, సౌర విద్యుత్ రంగంలో దుసుకుపోతున్నామన్నారు. రామగుండం ప్రాంతంలో మెడికల్ కాలేజి ఏర్పాటు కోసం సింగరేణి సంస్థ 500 కోట్లను చెల్లించటం జరిగిందని, దీంతో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు 7 సీట్లు ప్రత్యేకంగా కేటాయించటం జరిగిందన్నారు. అదే విధంగా ఇంజనీరింగ్ కాలేజిలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు 36 సీట్లు కేటాయించామన్నారు. గత వారం 7 క్యాటగిరిలలో 327 ఖాళీలను ఆన్‌లైన్ ద్వారా పరీక్ష నిర్వహించామని, భూపాలపల్లి ఏరియా సింగరేణి ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్‌ను

## ప్రభుత్వరంగ సంస్థలకు మార్గదర్శకంగా సింగరేణి

## జాతీయ, అంతర్జాతీయ అవార్డుల కైవసం

## వేడుకల్లో సింగరేణి జీఎం సయ్యద్ హబీభ్‌హుస్సేన్

అందుబాటులో తీసుకురావటం జరిగిందని వివరించారు. సింగరేణి ఆసుపత్రుల నిర్వహణ కోసం ఏడాదికి 259 కోట్లు ఖర్చు చేయటం జరుగుతుందని, పరీక్షల ఆధునీకరణకు 20 కోట్లు వెచ్చించటం జరిగిందని వివరించారు.

**ఉత్తమ కార్మికులకు సన్మానం....**

ప్రతి ఏటా మాదిరిగా ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలను కనబరచిన వారిని యాజమాన్యం తరపున ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీభ్‌హుస్సేన్ ఘనంగా సన్మానించారు. కేటికే 1 నుండి నన్నెబోయిన సురేష్ (ఫోర్‌మెన్), హాజమ్ రాందాస్ (ట్రామర్), కేటికే 5 నుండి రావుల సదానందం (ఎలక్ట్రీషియన్), గాండ్ల భీమేష్ (సపోర్ట్‌మెన్), కేటికే 6 నుండి బి శ్రీనివాస్ (లైన్‌మెన్), బొద్దు అశోక్ (కోల్‌కట్టర్), కేటికే 8 నుండి దర్వాజ రాజయ్య (సీనియర్ మైనింగ్ సర్దార్), పల్లెవేన స్వామి (పంప్‌ఆపరేటర్), కేటికే ఓసీపీ 02 నుండి మేరుగు రమేష్ (ఈపి ఆపరేటర్), ఎర్రంగుల వీరన్న (జనరల్ మజ్దూర్), కేటికే ఓసీపీ 3 నుండి ముప్పిడోజు రవికుమార్ (ఫిట్టర్), భూక్యా కోటేశ్వర్‌రావు (పంప్ ఆపరేటర్)ల కుటుంబ సభ్యులను శాలువాతో పాటు బహుమతులను అందజేశారు. అదే విధంగా బెస్ట్ ఎన్‌సిడబ్ల్యూఏ ఉద్యోగిగా కేటికే ఓసీపీ 02లో ఈపి ఆపరేటర్‌గా పనిచేస్తున్న బొబ్బాల మల్లారెడ్డిని సన్మానించారు. బెస్ట్ స్టూడెంట్‌గా మోరే శ్రీజ ఎస్ఎస్‌సిలో 9 జిపిఏ సాధించగా, ప్రచ్ఛిపాల్ కంపనీ స్థాయి స్కూల్ గేమ్స్‌లో 800, 1500 మీటర్ల పరుగుపందెంలో బంగారు పతకాన్ని సాధించి ఆల్‌రౌండ్ చాంపియన్‌గా నిలువగా సింగరేణి యాజమాన్యం తరపున ఘనంగా సన్మానం చేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు , అధికారులు కావూరి మారుతి, వెంకట్రామిరెడ్డి, జోతి, డాక్టర్ పద్మజ, సిజె సురేఖ, గుండు రాజు, క్రాంతికుమార్, యూనియన్ నాయకులు మోటపలుకుల రమేష్, జోగ బుచ్చయ్య పాల్గొన్నారు.

# రెపరెపలాడిన జాతీయ జెండాలు

*గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త*

78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గూడూరు మండలంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థల్లో, ఇతర సంస్థల్లో జాతీయ పతాకాలను ఎగురవేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసిల్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కోమల పోలీసుల సాయుధ గౌరవ వందనం మధ్య జాతీయజెండాను ఎగురవేయగా మండలానికి చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు, అధికారులు, ఉద్యోగులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ వీరస్వామి, ట్రెజరీ కార్యాలయం వద్ద ఎస్టీఓ ఎండి రఫీ, గ్రామపంచాయతిలో పంచాయతి కార్యదర్శి భీమా, పిఎసిఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ చల్ల లింగారెడ్డి. కాంగ్రెస్, బిజెపి మండల అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, గుండెబోయిన మల్లేష్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ జలగం సంపత్‌రావులు ఆయా పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిప వేడుకల్లో జాతీయ పతాకాలను ఎగురవేసారు. అరవింద కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్, టియుడబ్ల్యుజె మండల అధ్యక్షుడు గుర్రపు యాకాంబ్రం, పోలీస్‌స్టేషన్‌లో



సిఐ బాబురావులు జాతీయ జెండాలను ఎగురవేసారు. ఇంకా వివిధ కార్యాలయాల్లో ఆయా అధికారులు జాతీయ జెండాలను ఎగురవేసారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు మండల కేంద్రంలోని ప్రధాన రహదారులపై జాతీయ జెండాలతో నిర్వహించిన ఊరేగింపులు పట్టణవాసులను ఆకట్టుకున్నాయి. పలువురు విద్యార్థులు వివిధ జాతీయ నాయకులు, భారతమాత వేషధారణలతో ఈ ఊరేగింపుల్లో పాల్గొనడం విశేషం




# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

*కొత్తగూడ ఆగస్టు 15 ప్రభాతవార్త*



78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహిచారు. తహాశీల్దార్ కార్యాలయంలో రమాదవేవి, ఎంపిడిఓ కార్యలయంలో, పిహెచ్‌సిలో వివకువ ర్, బాలికల వసతి గృహంలో భాగ్యలక్ష్మి, అటవి శాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్‌వో వజహత్, కొత్తగూడ గ్రామపంచాయితీలో కార్యదిర్శి సుమన్, పోగుళ్ళపల్లి సొసైటీలో దేశిడి శ్రీనివాస్‌రెడ్డి, పశువుల వైద్యశాలలో శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ కార్యాయం స్థలం వద్ద వజ్జ సారయ్య, బిజేపి పార్టీ గద్దె వద్ద యాదగిరి మురళీ, బియ్యాల జనార్ధన్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ మండల నాయకులు జాతీయ జెండాను ఎగురవ వేసి ఘనంగా జరుపుకున్నారు.

# ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలకు దాతల సహకారం

*చెన్నారావుపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*




మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాతలు 20వేల రూపాయలను వితరణ చేసినట్లు హెచ్‌ఎం తేజావత్ జయ తెలిపారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉత్సవాలలో ఉప్పరపల్లి వాస్తవ్యులు అందె యాదగిరి పదివేల విలువైన టెన్ని కాయిట్, వాలిబాల్, స్కిప్పింగ్, షటిల్, చెస్, చైనీస్, చెక్కర తదితర క్రీడా సామాగ్రిని తన తండ్రి లక్ష్మయ్య, చేతుల మీదుగా అందించారు. హైదరాబాద్‌లోని పుల్లారెడ్డి ఫార్మసీ కాజేల్ అసిస్టెంట్ ప్రొఫేసర్ డాక్టర్ వి.రాధిక ఉప్పరపల్లి ఇంగ్లీషు ఉపాధ్యాయురాలు కే.మాధవి ఆధ్వర్యంలో 5వేల రూపాయల విలువైన స్టాఫ్ బాల్ క్రీడకు సంబంధించిన పరికరాలను అందజేశారు. హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహమ్మద్ హైమత్, పులి దేవేందర్, బాలాజీరావు నేతృత్వంలో పది మంది ఉత్తమ విద్యార్థులకు 5000 రూపాయలను నగదు పారితోషికం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ టీ.బాలాజీ, ఎంపిడివో శ్రీవాణిలు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయులు సమాజం కలిసి పనిచేయాలని, పాఠశాల పురోభివృద్ధిలో దాతల సహకారం అవసరమని ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలకు 20వేల రూపాయల విరాళాలను ఇచ్చిన దాతలు తదితర సేవా నిరతిని కొనియాడారు. కలామ్స్ ఫౌండేషన్ చైర్మన్ భాష మియా మాట్లాడుతూ పాఠశాలలో సభలు సమావేశాలు నిర్వహించడానికి వేదిక నిర్మాణానికి కలామ్ ఫౌండేషన్ చొరవ తీసుకుంటుందని తెలిపారు. జనవరి 26 నాటికి వేదిక నిర్మాణాన్ని దాతల సహకారంతో పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమ సమన్వయకర్తగా పిన్నింటి బాలాజీరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్‌కుమార్, పిన్నింటి బాలాజీరావు, సిహెచ్ మాధవి, మొగిళి, జి,సుందర్, కే.మాధవి, వర్దెల్లి సతీష్, కుమార్, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, రమాదేవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చింతకింది సుజాత, గ్రామ పంచాయతీ కార్యదర్శులు కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యాధికారికి ప్రశంసాపత్రం

*గంగారం, ఆగస్టు 15, ప్రభాతవార్త*



గంగారం పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ ప్రత్యూష ఆ ప్రాంత ప్రజలకు అందిస్తున్న ఉత్తమ సేవలకు గాను ప్రభుత్వం నుండి ప్రశంసాపత్రం అందుకుంది. ఈమేరకు గురువారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ విప్ రాంచంద ర్‌నాయక్ చేతుల మీదుగా వైద్యాధికారిణి ఈ ప్రశంసా పత్రం అందుకున్నారు. కాగా ప్రశంసాపత్రం అందుకున్న వైద్యాధికారిణి ప్రత్యూషను మండల ప్రజలు అభినందించారు.

# ఎమ్మార్సీలో జాతీయజెండా ఎగురవేత

*కేసముద్రం, ఆగస్టు 15, ప్రభాతవార్త*



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కేసముద్రం మండల విద్యావనరుల కేంద్రంలో నోడల్ హెచ్‌ఎం కొత్త జగన్మోహన్‌రెడ్డి జాతీయజెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన వారిని స్మరించుకున్నారు. ఈ వేడుకల్లో మండల కోఆర్డినేటర్ ఖాదర్, ఆపరేటర్ భిక్షపతి, ఐఇఆర్‌పిలు వెంకటరమణ, ఉపేందర్, సిఆర్పీలు సుల్తానా, పద్మ, నాగవాణి, స్వాతి, హెచ్‌ఎం దేవుసింగ్, ఉపాధ్యాయులు జ్యోతిశ్రీ, మేరీ, ప్రణీత, అనిత, మెసెంజర్ భిక్షపతి, అంగన్వాడీ టీచర్ లలిత. విశ్రాంత ఉపాధ్యాయుడు తొనుపునూరి కిష్టయ్య పాల్గొన్నారు.

# స్థూపాల స్థల ఆక్రమణకు యత్నం

*కేసముద్రం, ఆగస్టు 15, ప్రభాతవార్త*



కేసముద్రం విలేజిలో తెలంగాణ సాయుధ పోరాట యోధులైన మగ్రిపెల్లి రాజమల్లు, ఉల్లి సత్యనారాయణల స్థూపాలు ఉన్న స్థలాన్ని, వాటి పక్కన ఉన్న ఖాళీ స్థలాలను కబ్జా చేసుకునేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఎంసిపిఐయు రాష్ట్ర కమిటి సభ్యుడు పానుగంటి నర్సయ్య, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బానోతు చందులాల్ ఆరోపించారు. ఆయా స్థూపాల వద్ద వారు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 70 సంవత్సరాల క్రితం ఉల్లి సత్యనారాయణ, 12 సంవత్సరాల క్రితం మగ్రిపెల్లి రాజమల్లు స్థూపాలను నిర్మించారని ఇప్పుడు ఈ స్థలాలను గ్రామానికి చెందిన ఓ వ్యాపారి కబ్జా చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నానరని ఆరోపించారు. ఈ స్థూపాలను ప్రభుత్వ భూమిలో నిర్మించారని, ఈ భూమిని కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మగ్రిపెల్లి మొగిలి, ఉల్లి రాజేశ్వర్‌రావు, జాటోత్ బిచ్చా, బానోతు లాల్‌సింగ్ పాల్గొన్నారు.

# పాఠశాలకు బెంచీల బహుకరణ

*గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త*




మండలంలోని భూపతిపేట యుపిఎస్‌లో విద్యార్థుల సౌకర్యం కొరకు ఆ పాఠశాల ఉపాధ్యాయులతో పాటు పలువురు బెంచీలను బహు కరించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ బెంచీలను బహుకరి ంచగా వారిని పాఠశాల పక్షాన సత్కరించారు. నర్సంపేటకు చెందిన వ్యాపారి దుబ్బ రమేష్, శ్రీదేవి దంపతులు, కుమార్, చైతన్య బెంచీలను అందజేయగా తనతో పాటు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు బొల్లం గోపి, సిహెచ్ కృష్ణమూర్తి, ఇంజపురి నీరజ, బొమ్మినేని మమత, పడిగె వసంత, బోడ రమేష్, ఎం కీర్తి, ఎం మల్లారెడ్డిలు బెంచీలు విరాళంగా అందజేసినట్లు హెచ్‌ఎం బి గోపి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సత్యనారాయణతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఢిల్లీ వేడుకలకు పొనుగోడు విద్యార్థిని

*గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త*



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొనేందుకు మండలంలోని పొనుగోడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని భూక్య స్రవంతికి అవకాశం లభించింది. భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో గత నెలలో ఎర్నాకులంలో వారం రోజుల పాటు నిర్వహించిన ప్రేరణ ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొన్న స్రవంతికి ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనే అకకాశం కూడా దక్కింది. కాగా అదే పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వహించిన రజితతో పాటు విద్యార్థిని స్రవంతి ఈనెల 14న ఢిల్లీకి తరలివెల్లి గురువారం అక్కడ జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థిని స్రవంతిని పలువురు అభినందించారు.

# పాఠశాలకు నేమ్‌బోర్డు అందజేసిన టీచర్

*గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త*

ఏదైనా పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడికి ఆ పాఠశాల తోటి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కలిసి సన్మానించి బహుమతులు అందజేసి సాగనంపడం సాధారణంగా జరిగే ప్రక్రియ. అయితే ఇక్కడ ఇందుకు భిన్నంగా జరిగింది. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడే తాను పని చేసిన పాఠశాలకు కానుకను అందజేసి తన అభిమానాన్ని చాటుకున్నాడు. మండలంలోని కొల్లాపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పిండి అనిల్ కుమార్ గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయుడగా విధులు నిర్వహించి ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో వేరే పాఠశాలకు వెళ్లిపోయాడు. అయితే తాను పని చేసిన పాఠశాలకు తన గుర్తుగా నేమ్ బోర్డు కానుకగా అందజేసాడు. తన స్వంత డబ్బు వెచ్చించి తయారు చేయించిన ఈ నేమ్ బోర్డును స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం పాఠశాల మెయిన్‌గేటు వద్ద ఏర్పాటు చేయించారు. గ్రామస్తులు సదరు ఉపాధ్యాయుడిని అభినందించారు.

# వాడవాడన ఎగిరిన మువ్వన్నెల జెండా

*గంగారం, ఆగస్టు 15, ప్రభాతవార్త*



స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను గురువారం గంగారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేసారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పలు పాఠశాలల్లో ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసారు. కొన్ని గ్రామాల్లో ఉపాధ్యాయులను ఆయా గ్రామాల పెద్ద మనుషులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పలువురు అధికారులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# కస్తూర్బిభాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త*

కేజీబీవి కాటారం పాఠశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ చల్ల సునీత జెండా ఎగురవేయడం జరిగింది. అనంతరం విద్యార్థినీలు దేశభక్తి గీతాలపై నృత్యాలు, దేశభక్తి గీతాలాపన, ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. ప్రిన్సిపాల్ చల్ల సునీత రచించిన దేశభక్తి గీతాలను 9వ 10వ తరగతి విద్యార్థినీలు ఆలపించారు. 6వ తరగతి శ్రావణి బృందం వేసిన పాటమ్మ తోనే ప్రాణం అనే స్కిట్ పలువురిని ఆకట్టుకుంది. అవంతిక చేసిన క్లాసికల్ డ్యాన్స్ అలరించింది. ఇంకా భరతమాత గాంధీజీ నెహ్రూ వేష ధారణలో విద్యార్థినిలు అలరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం అంటూ ప్రిన్సిపాల్ చల్ల సునీత ఉపన్యసించారు. కార్యక్రమంలో సరిత, అరుణ, విజయ, రాజమణి, నళిన, లక్ష్మి, స్వప్న, శ్రీలత, సుజాత, శిరీష, మణిమాల, కవిత, పిఇటి రాజేశ్వరి, ఏఎన్ఎమ్ లక్ష్మి, క్రాఫ్ట్ లక్ష్మి మరియు విద్యార్థినీలు పాల్గొన్నారు.






## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

*ముగుళ్ళపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త*



మండలంలోని ఇస్సిపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పిక్ యూరియా కంపెనీ వరంగల్ జిల్లా ఇన్చార్జీ పోలినేని తిరుమల్ రావు ఆధ్వర్యంలో తహసిల్దార్ సునిత చేతుల మీదుగా బ్యాగులు, నోట్‌బుక్స్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పారచుకొని వాటిని చేరుకునే విధంగా చదువుల్లో ముందూండలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఎంతో మంది ఉన్నత స్థానాలక ఎదిగినారు. ప్రాధమిక విద్యా స్థాయిలో ఎటువంటి చెడు వ్యసనాలకు గురికాకుండా విద్యపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు చేరాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెటు కమిటి వైస్ చైర్మన్ రఫీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు తక్కళ్లపల్లి రాజు, నదిగోటి రాము,క్యాతరాజ్ రమేష్, అజయ్, పర్షురాములు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా స్వామి

*రేగొండ, ఆగస్టు 15, ప్రభాతవార్త*



కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా దుగ్యాల స్వామిని నియమించినట్లు ఆ సంఘం అధ్యక్షులు బానోతు రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని బాగిర్తిపేట గ్రామానికి చెందిన దుగ్యాల స్వామి మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తుండడంతో గుర్తించి ఎస్టీసెల్ మండల ప్రధాన కార్యదర్శి పదవి అప్పగించినట్లు బానోతు రవీందర్ తెలిపారు. నియామక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోతు రవీందర్‌లు స్వామికి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్టీసెల్ మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనా దుగ్యాల స్వామి కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్యకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం స్వామి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డికి, ఎస్టీ సెల్ అధ్యక్షులు కోరిక సమ్మయ్య నాయక్‌కు కృతజ్ఞతలు తెలపారు. పార్టీ కోసం తన వంతు కృసి చేస్తామని అన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థంగా అంగన్వాడీ కేంద్రానికి విద్యాసామాగ్రి అందజేత

*కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త*



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ నగర్ కాలనీకి చెందిన ఎడ్ల సతీష్ తండ్రి కీ.శే ఎడ్ల సమ్మయ్య జ్ఞాపకార్థంగా ఎర్రగుంటపల్లెలోని అంగన్వాడి కేంద్రంలో చదువుకుంటున్న పిల్లల సౌకర్యం కోసం సీలింగ్ ఫ్యాన్, చాప, పలకలు, బలపాలు, ఆల్ఫాబెట్ ఫీట్, ఇంగ్లీష్ వర్డ్స్ ఫీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎడ్ల సతీష్‌ని గ్రామస్తులు, యువకులు అభినందించారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*కాళేశ్వరం, ఆగస్టు 15, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండల కాళేశ్వరం గ్రామంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ జాతీయ పతాకం ఆవిష్కరించారు. గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు.

**-హరిత హోటల్ వద్ద**

మేనేజర్ జక్కం సురేష్ హరిత సిబ్బందితో కలిసి జాతీయ జెండా ఎగుర వేశారు.

-జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ జాతీయ పతాకం ఆవిష్కరించారు. అంతకుమందు గ్రామంలో భారత్ మాతాకీ జై అంటు నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థి, విద్యార్థినీలు నృత్యం చేస్తూ పలువురిని ఆనందపరిచారు.

## కొట్టే సతీష్‌ని సన్మానించిన జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయ బృందం

*కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త*



78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల బృందం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ కొట్టే సతీష్‌ని ఆహ్వానించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థ మరియు కొట్టే సతీష్ చేసిన సేవలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకోవడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి మాట్లాడుతూ..గతంలో జెడ్పిహెచ్ఎస్ కాటారం 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, ప్యాకెట్ మనీ పంపిణీ మరియు త్వరలో (05) ఐదు లక్షల విలువ చేసే కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు గురించి ప్రస్తావిస్తూ స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు కొట్టే సతీష్‌కు శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొట్టే సతీస్ మాట్లాడుతూ...(గివ్ ఇట్ బ్యాక్ టు ద సొసైటీ) ప్రతి ఒక్కరు కూడా తను సంపాదించిన దాంట్లో కొద్దిగా సమాజం కోసం, పేదవారి కోసం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి, ఉపాధ్యాయులు సమ్మయ్య,బొల్లం సతీష్, రాజు నాయక్, షకీల్ అహ్మద్ ఖాన్, కవిత, దివాకర్, విజయలక్ష్మి మరియు స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులకు స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా మిఠాయిలను పంచారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*మహాముత్తారం, ఆగస్టు 15, ప్రభాతవార్త*

ఘనంగా 78వ స్వాతంత్ర్య వేడుకలను మహాముత్తారం మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. త్రివర్ణ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, పోలీస్ స్టేషన్‌లో మహేందర్ కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక అధికారి వెంకటేశ్వర రావు, జిల్లా జెడ్‌పీహెచ్ఎస్‌లో ప్రధాన ఉపాధ్యాయులు రాంసింగ్ ప్రాథమిక సహకార పరపతి సంఘములో పాక్స్ చైర్మన్ సోమా శాంతకుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పక్కల సడవలి, బీజెపి మండల అధ్యక్షులు పూర్ణ చందర్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు గ్రామ గ్రామాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

*రేగొండ, ఆగస్టు 15, ప్రభాతవార్త*



మండలంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించు కున్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్వేత, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై సందీప్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ హిమాబిందు, ఎంపీడివో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావులు స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మువ్వన్నెల జెండాను ఎగరవేసి జనగణమన గీతాలాపన చేశారు. తాసిల్దారు శ్వేత విద్యార్థులకు నోటు బుక్స్, పెన్నులు పంపిని చేశారు. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు జెండా ఆవిష్కరించి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, బిజెపి మండల పార్టీ కార్యాలయాల్లో ఆ పార్టీ మండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య, టిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయాల్లో ఆ పార్టీ మండల అధ్యక్షులు అంకం రాజేందర్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. వివిధ శాఖల అధికారులు, ఆయా పార్టీల కార్యకర్తలు, నాయకులు, యూత్ సంఘాలు, ప్రజలు, పాల్గొన్నారు.

## ప్రశంస పత్రాలు అందుకున్న ఉత్తమ ఉద్యోగులు

*రేగొండ, ఆగస్టు 15, ప్రభాతవార్త*



స్వతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకొని మండలంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందుకున్నారు. తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనచి చేస్తున్న జె.స్పందన, ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న అసిస్టెర్ ప్రాజెక్టు ఆఫీసర్ ఎస్.కె జామీర్ పాషా, వ్యవసాయ శాఖలో గోరి కొత్తపల్లి మండల చిన్నకొడపాక సెక్టర్ ఏఈఓగా పనిచేస్తున్న బైరు ప్రశాంత్, ఈ పంచాయతీ శాఖలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఎం సుధీర్, ఆఫీస్ సబార్డినేటర్ ఆనందంలు ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. వీరికి గురువారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిధిగా హాజరైన అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదాం వీరయ్య, జిల్లా కలెక్టర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. ప్రశంస పత్రాలు అందుకున్న ఉత్తమ ఉద్యోగులు జిల్లా అధికారులకు, మండల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సాహంగా మండలంలోని ప్రజలకు మరింత సేవలందిస్తామని తెలిపారు.

## ఆదర్శనగర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

*కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త*

స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని ఆదర్శ నగర్ కాలనీ వాసులు గురువారం ఉదయం భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులకు పూల దండాలు పువ్వులు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాలనీ అధ్యక్షులు ఆత్మకూరి కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆత్మకూరి కుమార్ మాట్లాడుతూ..ఎందరో మహనీయుల త్యాగం నేటి స్వాతంత్ర్యం అని కొనియాడారు. విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. కాలనీ అధ్యక్షులు ఆత్మకూరి కుమార్, ఉపాధ్యక్షులు దాసరి గట్టయ్య, కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, సంతోషం శ్రీనివాస్ రెడ్డి, బండం బాపిరెడ్డి, గద్దె రాంరెడ్డి, పెనుకొండ బాపు, చీర్ల లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ డిఈఓ ఆఫీస్ ఏఎస్ఓ విజయ్ కుమార్‌కు అవార్డు బహుకరణ

*హన్మకొండ ఎడ్యుకేషన్, ఆగస్టు 15, ప్రభాతవార్త :*



గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హన్మకొండ డిఈఓ ఆఫీస్ లో పనిచేయుచున్న అసిస్టెంట్ స్టాటిస్టికల్ కో ఆర్డినేటర్ విజయ్ కుమార్‌కి జిల్లా మంత్రి శ్రీమతి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ ప్రావీణ్యల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. సమగ్ర శిక్షలోని అమ్మ ఆదర్శ పాఠశాల సివిల్ పనులు, యుడైస్, విద్యార్థుల ముఖ హాజరు, విద్యాశాఖకు సంబందించిన అనేక స్టాటిస్టికల్ డాటాను సమన్వయపరిచే పనులను సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను ఈ అవార్డు బహుకరణ జరిగింది. ఇందుకుగాను ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది సమగ్ర శిక్ష సిబ్బంది, సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంగం జిల్లా అధ్యక్షులు, మొగిలి చర్ల శ్రీణివాస్, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రశంస పత్రాన్ని అందుకున్న రూరల్ సిఐ రంజిత్‌రావు

*శాయంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త*



రూరల్ సిఐగా విధులు నిర్వహిస్తున్న పి.రంజిత్‌రావు ఉత్తమ ప్రతిభ ప్రశంస పత్రాన్ని గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా చేతుల మీదుగా అందుకున్నారు. విధి నిర్వాహణలో సమర్ధవంతమైన సేవలు, ప్రజలకు అందించే ప్రతిభ గల పోలీసులకు స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంస పత్రాలను అందజేస్తారు. ఇటీవలే రంజిత్‌రావు, కఠిన సేవా పతాకాన్ని కూడా అందుకున్నారు. మంచిర్యాల పట్టణ ప్రంతానికి చెందినరంజిత్‌రావు 2012లో ఎస్ఐగా పోలీస్ శాఖలో చేరాడు. 12 ఏండ్ల పాటు వివిధ జిల్లాల్లో సమర్ధవంతంగా పని చేసి ప్రస్తుతం సిఐగా విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాడు. వరుస పథకాలు రావటంతో శాయంపేట, దామెర మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## త్యాగధనుల ఫలితమే స్వేచ్ఛ జీవితం

**-ఎస్ఐ సిహెచ్ ప్రమోద్‌కుమార్**

*శాయంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త*



ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే స్వేచ్ఛ జీవితమని ఎస్ఐ ప్రమోద్‌కుమార్ అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల పోరాట బలం, అమరజీవుల త్యాగఫలం బ్రిటిష్ పాలకులపై తిరుగులేని పోరాటాల విజయమే స్వాతంత్ర్య దినోత్సవం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం అందరి బాధ్యత

## ఎందరో త్యాగాల ఫలితం నేటీ స్వాతంత్రం

**-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి**

*శాయంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త*



బ్రిటీష్ సంకెళ్ల నుంచి భారతదేశం స్వేచ్ఛ వాయువను పీల్చుకోవడానికి తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుచ్చిరెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణి చేసుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రని, ఆదర్శాలను, విలువలను నేటితరం వారు పూర్తిగా తెలుసుకోవాలని అభిప్రాయపడ్డారు. మండల ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వైనాల కుమారస్వామి, చింద రవి, దుబాస్ కృష్ణమూర్తి, మారెపల్లి రవీందర్, తడుక కుమారస్వామి, రఫీ, మామిడిపల్లి సాంబయ్య, రవిపాల్, రాజు, రాజేందర్, మార్కొండేయ, బాసాని రవి, కట్టయ్య, ప్రపంచరెడ్డి, పత్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారథి ఉద్యోగ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా జూపాక శివ

*శాయంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త*



శాయంపేట మండలం వసంతాపూర్ గ్రామానికి చెందిన జూపాక శివ తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగ సంఘం, వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ అవకాశం కల్పించిన తోటి కళాకారులకు ధన్యవాదాలు తెలిపారు. తన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తానని రాష్ట్రంలో వరంగల్ జిల్లా సాంస్కృతిక సారథి పనితీరుతో ప్రజలందరినీ మెప్పిస్తానని తోటి కళాకారుల మంచి చెడులకు తోడు ఉంటానని వెల్లడించారు. పిఆర్సి ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## తండాలలో మీటర్ల బిగింపు కార్యక్రమం షురూ

*పర్వతగిరి, ఆగస్టు 15, ప్రభాతవార్త*



పర్వతగిరి మండలంలోని దేవీలాల తండాలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు అయిన శ్రీనివాస్ నాయక్ మొట్టమొదటిసారిగా తన ఇంటికి విద్యుత్ మోటర్ బిగించుకొని ఉంచుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ మీటరును గౌరవ శాసన సభ్యులు నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నాయక్‌ని ఎమ్మెల్యే అభినందించారు. అలాగే మండలంలోని అన్ని తండాలలో ప్రజలను అవగాహన చేపించి ప్రతి ఒక్కరూ మీటరు బిగించుకొని విద్యుత్ ప్రమాదాలు నివారించడానికి కృషి చేయాలని కోరారు. అన్ని తండాలో మీటర్లు బిగించుకున్నటయితే అదనపు ట్రాన్స్ఫర్మర్లు పెట్టడానికి అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలియజేశారు. అనిల్‌రావు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్న సుందర్శన్ గౌడ్

*హనుమకొండ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :*



గురువారం సాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ కాజీపేట సర్కిల్ పరిధిలో ఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న అనపురపు సుదర్శన్ గౌడ్ ఉత్తమ ఉద్యోగిగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మరియు మేయర్ గుండు సుధారాణి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అనుకున్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అనుకున్నారు. ఈసందర్భంగా సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని అవార్డు రావాడానికి సహకరించిన డిప్యూటీ కమిషనర్ రవీందర్‌కు కమిషనర్ మేయర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ పోలీస్ అవార్డు అందుకున్న ఎల్కతుర్తి పోలీస్ రాజు

*ప్రభాతవార్త, ఎల్కతుర్తి:*



ఎల్కతుర్తి మండల కేంద్రంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ రాజుకు ఉత్తమ పోలీస్ కానిస్టేబుల్ అవార్డు మంత్రి కొండ సురేఖ, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ఉత్తమ పోలీస్ కానిస్టేబుల్ అవార్డు అందుకున్నట్లుగా రాజు తెలిపారు. రాజు మాట్లాడుతూ.. కష్టపడితే సాధించలేనిది ఏది లేదని, పోలీసులు స్టేషన్‌లే కాకుండా ఇతర పోలీస్ స్టేషన్‌లో కష్టం వెనుక విజయాలు ఉంటాయని తెలిపారు. అలాగే మంత్రి కొండ సురేఖ, కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం సంతృప్తిగా ఉందని ఈ సందర్భంగా మీడియాతో వివరించారని అన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*ప్రభాతవార్త, ఎల్కతుర్తి:*

మండలంలోని వివిధ గ్రామాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆయా గ్రామపంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్స్, కార్యదర్శులు, అంగన్వాడీ సెంటర్‌లో టీచర్లు, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, ఎంపీడీవో కార్యాలయంలో, తహసిల్దార్ కార్యాలయంలో, ఎస్సై, సీఐ కార్యాలయంలో పాటు ఇతర ఆటో యూనియన్, గౌడ సంఘం, అంబేద్కర్ యువజన సంఘాలు ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ ఘనంగా నిర్వహించారు.




## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జెండావందనం

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 15 ప్రభాతవార్త :*



హనుమకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్వాతంత్రాన్ని సాధించుకున్న తరువాత దేశం వ్యవసాయం, పారిశ్రామిక, శాస్త్ర సాంకేతికరంగాల్లో ఎంతో పురోగతి సాధించిందని, స్వాతంత్ర స్ఫూర్తిని నేటి యువకులు అవగతం చేసుకోవాలని ఆమె అన్నారు. కళాశాల అభివృద్ధికి బోధన బోధనేతర సిబ్బంది సహాయ సహకారాలతో రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలిపే విధంగా తమవంతు కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కేయూ పాలకమండలి సభ్యులు డా.చిర్రా రాజు, వైస్‌ప్రిన్సిపాల్ డా.పుల్ల రమేష్, సహాయక రిజిష్టర్ అశోక్‌బాబు, డా.భాస్కర్, ఆచార్య జయచందర్, డా.రమేష్‌రెడ్డి, డా.భాస్కర్, ఎన్‌సీసీ అధికారులు డా.స్వామి, డా.ప్రసాద్, కళాశాల పీఆర్వో డా.ఆదిరెడ్డి, డా.జితేందర్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ఓరవడులతో విశ్వవిద్యాలయం ముందకు పయనం

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 15 ప్రభాతవార్త :*



నూతన ఓరవడులతో విశ్వవిద్యాలయం ముందకు పయనం అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో 78వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలలో ముఖ్య అతిథిగా పాల్గొని విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్‌లాల్, డా.బి.రమ, డా.ఎన్.సుదర్శన్, డా.సుకుమారి సమక్షంలో జాతీయ జెండాను ఎగురవేసి భోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం మిమిక్రీ వర్క్‌షాప్‌లో ఓరియంటేషన్ ను పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. పద్మశ్రీ నేరెళ్ల వేణుమాధవ్ సతీమణి శోభావతినిశాలువ జ్ఞాపికతో సన్మానించారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బోధన బోధనేతర ఉద్యోగులకు నిర్వహించిన క్రీడా పోటీల, విశ్రాంత ఉద్యోగుల క్రీడాపోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

## యాంటీ ర్యాగింగ్ పోస్టర్ విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 15 ప్రభాతవార్త :*



విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి యాంటి ర్యాగింగ్ పోస్టర్‌ను గురువారం విడుదల చేశారు. కార్యక్రమంలో క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్, డీన్, అకాడమిక్ ఆడిట్ ఆచార్య జి.హనుమంతు, క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య, రసాయన శాస్త్ర విభాగ అధిపతి ఆచార్య టి.సవితాజ్యోత్స్న, ఆచార్య వెంకయ్య, రసాయన శాస్త్ర విభాగ అధిపతి ఆచార్య టి.సవితా జ్యోత్స్న, వసతి గృహ సంచాలకులు డాక్టర్ ఎల్‌పి.రాజ్‌కుమార్,డా.మామిడాల ఇస్తారి పాల్గొన్నారు.

# ములుగులో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**ములుగు జిల్లాలో అభివృద్ధి పథకాల వెలుగులు**
**సంక్షేమ పథకాలు పక్కాగా అమలు**
**ములుగులో వైద్య కళాశాల, ట్రైబల్ యూనివర్సిటీ తరగతులు ప్రారంభం**
**ఆరు గ్యారంటీలు, రుణమాఫీ అమలు**
**మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క)**



**ములుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో గురువారం జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఉదయం నుండి మద్యాహ్నం వరకు పండుగ వాతావరణలో పంద్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకంర టి.ఎస్‌తో కలిసి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లా 2019 లో ఏర్పడినప్పటి నుండి వెనుకబడిన జిల్లాగా ఉండగా ఇప్పుడు కొత్త మెరుగులతో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి పథంలో తీసుకెళ్లుటకు నూతన ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. అందులో భాగంగా జిల్లాలో నూతన సమీకృత జిల్లా కార్యాలయం సముదాయ భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, వైద్య కళాశాల ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందని తెలిపారు. రవాణ సౌకర్యం లేని మారుమూల గ్రామాలలోని ఆదివాసీ గిరిజనులకుమెరుగైన సేవలు అందించుటకు రాష్ట్రంలోనే తొలిసారిగా నూతన ఆలోచనలతో రెండు కంటైనర్ హాస్పిటల్స్ మరియు పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. శ్రీసమ్మక్క సారలమ్మ మేడారం జాతరకు గతంలో ఎన్నడు లేని విధంగా 110 కోట్లు వెచ్చించి ఒక కోటి 50 లక్షల మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా జాతరను నిర్వహించు కున్నామని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుందని, ప్రజా సంక్షేమం కోసం మన జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని మీకు వివరించడానికి సంతోషిస్తున్నానని ఆమె అన్నారు. ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే మహాలక్ష్మీ పథకం ప్రారంభించామని, తెలంగాణ ఆడబిడ్డలను మహాలక్ష్మీలను చేయాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని అందులో భాగంగానే పైసా ఖర్చు లేకుండా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చునని తెలిపారు. డిసెంబర్ 9వ తేదీ మహాలక్ష్మీ పథకం ప్రారంభం నుండి ములుగు జిల్లాలో ఇపనపటి వరకు 46 లక్షల 66 వేల 852 మంది మహిళలకు 25 కోట్ల 10 లక్షల 71 వేల 800 రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని మంత్రి సీతక్క వివరించారు. జిల్లా ప్రజల సౌకర్యర్థం జిల్లా కేంద్రంలో 2 కోట్లు, మంగపేటలో 52 లక్షలు రూపాయల నిధులతో మాడల్‌బాస్టండ్ నిర్మాణం, ఏటూరునాగారం లో 4.5 కోట్లతో కొత్త బస్ డిపో నిర్మించుటకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే గొప్ప పథకాన్ని ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా సేవలను మరింత విస్తృత పరిచి 10 లక్షల వరకు ఉచిత వైద్యం పొందేలా తెచ్చిన పథకంలో భాగంగా జిల్లాలో 5 లక్షల నుండి 10 లక్షలకు పెంపు పథకంలో ఇప్పటి వరకు 3021 మందికి 565 రకాల వైద్య సేవలకు గాను 6 కోట్ల 28 లక్షల 45 వేల 804 రూపాయలు లబ్ది జరిగిందని అన్నారు. సీజనల్ వ్యాధుల నిర్మూలనకు ఇంటింటా జ్వరం సర్వేలు ప్రతి 15 రోజులకు ఒక్కసారి నిర్వహించి ఇప్పటి వరకు 44 వేల 913 గృహాలను సందర్శించి లక్ష 46 వేల 408 మందిని పరీక్షించడం జరిగిందని తెలిపారు. అందులో 31 మలేరియా, 11 డెంగీ కేసులు నిర్ధారించి వ్యాధిగ్రస్తులకుచికిత్స అందించడం జరిగిందని తెలిపారు. అటవీ ప్రాంతాలలో తక్షణ వైద్య సహాయం అందించుటకు రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా నూతన ఆలోచనతో తాత్కాలిక కంటైనరులను సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలంలో పోచాపూర్‌లో, వాజేడు మండలంలోని ఎడ్చర్లలో నిర్మాణం చేయడం జరిగిందని మంత్రి సీతక్క విరించారు. ములుగు జిల్లాలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు నిర్వహించి తరగతులు ప్రారంభిస్తామని అన్నారు. సమ్మక్క సారలమ్మ గిరిజన విశ్వ విద్యాలయం కోసం దాదాపు 337 ఎకరాల భూమి కేటాయింపు చేయడం జరిగిందని, ఈ నెలలో అడిస్మషన్లు చేపట్టివచ్చే నెలలో మొదటి బ్యాచ్ ప్రారంభం కానుందని తెలిపారు. ప్రజల చెంతకే ప్రభుత్వ పాలన అభయహస్తం, ఆరు గ్యారంటీలు పథకాలకుప్రజల నుండి 99,364 దరఖాస్తులు రాగా ప్రతి దరఖాస్తును పరిశీలించి గృహజ్యోతి, మహాలక్ష్మీ పథకాలు రాని దరఖాస్తుదారుల డేటా సవరణ ప్రజా పాలన మండల సేవా కేంద్రాల ద్వారా సరి చేయడం జరుగుతున్నదని సీతక్క పేర్కొన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా జిల్లాలో 200 యూనిట్ల వరకు 37 వేల 478 విదునయత్ వినియోగదారులకు ఉచితంగీ జీరో మిల్లులు అందించడ జరిగిందని, తద్వారా ఇప్పటి వరకు 5 కోట్ల 77 లక్షల 88 వేల మందికి సబ్సిడీ కల్పించామని అన్నారు. ములుగు జిల్లాలో 26 వేల 106 వనయవసాయ బావులకు 110 కోట్ల వ్యయంతో 24 గంటల ఉచిత విద్యుత్, 250 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తున్న నాయి బ్రహ్మణులు, రజకులకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. మహాలక్ష్మీ పథకంలో భాగంగా జిల్లాలో 45 వేల 352 మందిని అర్హులుగా గుర్తించి ఇప్పటి వరకు 500 రూపాయల చొప్పున 71 వేల 768 సిలెండర్లను డెలివర్ చేసి, 2 కోట్లకు పైగా సబ్సిడీని లబ్దిదారుల ఖాతాలో జమచేశామని మంత్రి సీతక్క వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు రబీ, ఖరీఫ్ పంటలకు 144 కొనుగోలు కేంద్రముల ద్వారా ఒక లక్ష 47 వేల 907 టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 20 వేల 16 మంది రైతులకు 323 కోట్ల 9 లక్షల రూపాయలను చెల్లింపు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతర అయిన మేడారం సమ్మక్కక సారలమ్మ అభివృద్ధి పనులు చేపట్టుటకు వివిధ శాఖలకు 110 కోట్లు రూపాయలను మంజూరు చేశామని తెలిపారు. జాతర సందర్భంగా మేడారం దేవస్థానంకు 13 కోట్ల 25 లక్షల 22 వేల రూపాయల ఆదాయం సమకూరిందని అన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ లు జిల్లాలో స్వయం సహాయక సంఘాల ద్వారా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో బొగత వాటర్ ఫాల్స్ దగ్గర ఏర్పాటుచేయడం జరిగిందని వివిరించారు. మహిళా సంఘాలకు 2 లక్షల రూపాయల వరకు రుణ బీమా, 10 లక్షల రూపాయల వరకు ఇందిరా జీవిత బీమా పథకం ప్రవేశ పెట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జీ, శ్రీజ, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మహిళలు, జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా మహిళలు, వ్యవసాయ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి సీతక్క పరిశీలించారు.

## లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండాపండుగ

**ములుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ములుగు జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు ఆధ్వర్యంలో జాకారం లారీ ఆఫీస్ వద్ద జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎందరో మహానుభావులు నేలకొరిగారని తెలిపారు. బ్రిటిషర్లతో అలుపెరగని పోరాటం చేసి ఎంతో మంది అసువులు బాసారని ఆయన పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ల పోరాటం తరువాత 1947 ఆగస్టు 15న భారత దేశం 200 సంవత్సరాల బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తి పొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు, ఎం. బ్రహ్మాచారి, ఎర్రం సమ్మయ్య, రాజేందర్, చాంద్ పాషా, సిహెచ్. రాజు, బి. సంతోష్, జవహర్, వి. రాజు, ఎల్. శ్యాం, లక్ష్మణ్, పాపిరెడ్డి పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా అవిష్కరించిన మంత్రి సీతక్క

*ములుగు. ఆగస్టు 15, ప్రభాతవార్త :*



78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. సీతక్క త్రివర్ణ పతాకం ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బానోత్ రవి చందర్, ఎండీ. చాంద్ పాషా, గొల్లపల్లి రాజేందర్ గౌడ్, వంగ రవి యాదవ్, చింతనిప్పుల బిక్షపతి, పల్లె జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం శక్తితో అభివృద్ధి చెందాలి

**కాంగ్రేస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బాదం ప్రవీణ్**



**ములుగు, ఆగస్టు 14, ప్రభాతవార్త :** యువత స్వయం శక్తితో అభివృద్ధి చెందాలని కాంగ్రేస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు బాదం ప్రవీణ్ అన్నారు. ములుగు మండలం అబ్బాపూర్ గ్రామంలో తోట దేవెందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన హనుమాన్ ఎలక్ట్రికల్ షాపును బాదం ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బను కట్ చేసి ప్రారంభించారు. అంతకు ముందు జరిగిన పూజా కార్యక్రమంలో షాప్ యజమాని కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బాదం ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామాల్లోని యువత తోట దేవెందర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి పథకాలు చేసుకునేందుకు తన వంతుగా తగిన సలహాలు సూచనలు అందజేస్తానని ఆయన తెలిపారు. నిరుద్యోగులు ఉద్యోగం లేదని బాధపడకుండా స్వతహాగా ముందు కు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లె జయపాల్ రెడ్డి, గండి కుమార్, రమేష్, ప్రభాకర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నల్లగుంటలో డాక్టరేట్ ఇటికాల వసంతకు షీల్డ్ బహుకరణ

**రూ. 5116 లు నగదు బహుకరణ**

**వెంకటాపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామంలో డాక్టరేట్ పొందిన డా.ఇటికాల వసంత ను గ్రామస్థులు గురువారం ఘనంగా సన్మానించారు. వసంతను శాలువాతో సన్మానించి షీల్డ్ బహుకరించి 5116 రూపాయల నగదును బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మందల సుచరిత శ్రీధర్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భూక్య జవహర్ లాల్, మాజీ ఉపసర్పంచ్ భూక్య శంకర్, మాజీ ఎంపీటీసీ చర్లపల్లి సునీత సతీష్, గ్రామపెద్దలు కొమురవెల్లి రమేష్, పులి మధుసూదన్ రెడ్డి, వెల్డర్ సాగర్, మండల ప్రభాకర్ రెడ్డి, మునిగంటి రాజేందర్ రెడ్డి, తంగెళ్లపల్లి శ్రీధర్, గువ్వా శరత్, గోశాల కిరణ్, బల్ల ధర్మరాజు, బీట్ల ప్రసాద్, పోల్దాసరి రవీందర్, మేరుగు రమేష్, నాగుల రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాబుద్ధులు నేర్చిన పాఠశాలలోనే విద్యాబోధకులుగా

**క్లాస్‌మెట్స్‌కు చెవుల అమరేందర్ ఘన సన్మానం**
**స్వంత గ్రామంలో ఉద్యోగం చేయడం అదృష్టం**
**సేవలందించి పుట్టిన ఊరు రుణం తీర్చుకోవాలి**
**లక్ష్మీదేవిపేట స్కూల్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్**
**మేడారం ట్రస్టు బోర్డు మాజీ డైరెక్టర్ తండ రమేష్**



**వెంకటాపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** చిన్న నాటి నుండి కలిసి చదువుకున్న స్నేహితులు తిరిగి ఉపాధ్యాయులుగా అదే పాఠశాలలో విద్యాబోధన చేయడంతో తోటి స్నేహితులు వారికి 78వ స్వాతంత్ర్య దినోత్సవం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి అధ్యక్షతన గురువారం ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన పెండ్యాల సలేంద్రం వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలలో 12 ఏళ్లు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించి ఇటీవల జరిగిన బదిలీల్లో ఎంపీపీఎస్ లక్ష్మీదేవిపేట పాఠశాలకు బదిలీపై వచ్చారు. ఎండీ. సర్వర్ అహ్మద్ పప్కాపూర్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా సేవలందించి బదిలీల్లో నర్సింగాపూర్ ప్రైమరీ పాఠశాలకు బదిలీపై వచ్చారు. వెంకటాపూర్ ఎంపీడీఓ కార్యాలయంలో ఆఫీస్ సబార్డి నేట్‌గా సుదీర్ఘ కాలంగా విధులు నిర్వర్తించిన కొత్తపల్లి ఆనందం ఇటీవల జరిగిన బదిలీల్లో లక్ష్మీదేవిపేట హైస్కూల్‌కు బదిలీపై వచ్చారు. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు చిన్ననాడు అదే పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకొని, తిరిగి ఉపాధ్యాయులుగా అదే పాఠశాలకు రావడం పట్ల గ్రామస్థులు హర్షిస్తున్నారు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ చెవుల అమరేందర్ గ్రామంలో ఉన్న మిగతా క్లాస్‌మెట్స్ తండ రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శాలువాలు కప్పి, పూల దండలు వేసి, మెమొంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, మేడారం ట్రస్టు బోర్డు మాజీ డైరెక్టర్ తండ రమేష్, ప్రముఖ న్యాయవాది రమేష్, ఉపాధ్యాయులు బండి సురేష్, కొండ్ల క్రిష్ణమూర్తి, శ్రీనివాస్, సుధాకర్, సుమన్, సాంబయ్య, యువజన సంఘం నాయకులు అల్లం ఓదెలు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లాలోనే కీర్త ప్రతిష్టలు.....ఈ అధికారుల సేవలు ..!



**మంత్రి సీతక్క చేతుల మీదుగా అధికారులకు అవార్డు**
**ప్రజా సమస్యల పరిష్కారంలో ఎనలేని కృషి**
**వరదల సమయంలో మేడారం ఏరియా అప్రమత్తం చేసెను**
**ప్రజల ఆరోగ్యం, త్రాగునీరు, పారిశుధ్యంపై ఎంపిడివో సేవలు**
**ప్రజలు గుర్తుంచుకునే విధంగా సేవలందించిన అధికారులు**



**మేడారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మారుమూల ప్రాంతానికి బధిలీ పై వచ్చిన ఎంపిడివో, తహసీల్దార్ తమదైన శైలిలో ఎంతో కృషి చేస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారు. జిల్లాలోనే కీర్త ప్రతిష్టలు రావడం ఎంతో గొప్ప విషయంగా భావిస్తున్నారు. వేరే ప్రాంతం నుండి తాడ్వాయి మండలానికి రావడం అంత ఆశామాశ కాదనే విధంగా ఇక్కడ అధికారుల పనులు ఉంటాయి. తాడ్వాయి మండలంలో పని చేసిన వెళ్లిన అధికారులు రాష్ట్రంలో ఎక్కడైనా పని చేస్తారు. ఎందుకంటే ఇక్కడ అన్ని రాజకీయ పార్టీల నాయకుల ఒత్తిడులు ఉంటాయి. ఎంపిడివోగా వచ్చిన వసూణా రాణి అనతి కాలంలోనే ప్రజలు మన్ననలు పొందుతున్నారు. ప్రజల ఆరోగ్యం, పారిశుధ్య పనులు చేయించడం కింది స్థాయి వారితో పనులు చేయించడంలో ప్రజల మన్ననలు పొందారు. వరదల సమయంలో విపత్తు ముంపుతో ముంపు రాకుండా ప్రజలను అప్రమత్తం చేయడంలో తహసీల్దార్ తోట రవీంధర్ అందె వేసిన విధంగా కృషి చేశారు. జులైలో 15 రోజుల పాటు కుండ పోతగా వర్షాలు కురిశాయి. వాగులు, వంకలు, తోగులు పొంగి ప్రవహిస్తున్నాయి. మిగతా అధికారులతో కలిసి గ్రామాల వారిగా పర్యటించేవారు. మేడారం ఏరియాలో పర్యటించి అక్కడే తిష్ట వేసి సేవలందించేవారు. జంపన్నవాగు మంపు బాగా ఉంటుంది. ఈ విషయం తెలుసుకొని అక్కడికి చేరుకొని వాగు పరిసర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పించేవారు. పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తూచా తప్పకుండా పనులు నిర్వర్తించేవారు. ఈవిషయం ప్రభుత్వం దృష్టికి వెళ్లింది. తాడ్వాయి తహసీల్దార్‌కు విశిష్ట సేవా పథకం రావడంతో స్వాతంత్ర్య దినోత్సవం రోజున మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డును అందుకొని ప్రజల మనసులో నిలిచారు.

# అత్యంత వైభవంగా ఏజెన్సీలో స్వాతంత్ర వేడుకలు

**తాడ్వాయి మండల వ్యాప్తంగా జరిగిన స్వాతంత్ర పండుగ**
**పాఠశాల విద్యార్థులకు తహసీల్దార్ పెన్నులు, నోట్‌బుక్స్ పంపిణీ**
**జెండా పండుగలో గౌవర వందనం చేసిన పోలీసులు**
**ప్రశాంతంగా జరిగిన ఈ పండుగలో విద్యార్థులకు క్రీడా పోటీల బహుమతులు**

**మేడారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఏజెన్సీలో అత్యంత వైభవంగా స్వతంత్ర వేడులకలు జరిగాయి. 78వ స్వాంతంత్రం సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రజలు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, ఆయాశాఖల అధికారులు నూతన వస్త్రాలు ధరించి జెండా పండుగకు హాజరైనారు. స్థానిక పోలీస్ స్టేషన్,తహసీల్దార్ కార్యాలయం, ఎంపిడివో కార్యాలయం, అగ్రికల్చర్ కార్యాలయం, గ్రామ పంచాయతీలో





స్పెషల్ అధికారిగా వసూణా వాణి జెండా ఎగరవేశారు. అశ్రమ హైస్కూల్ , పశువుల ఆస్పత్రిలో సహాయ వైద్యులు రాజు, సిబ్బంది, ఐసిడిఎస్ కార్యాలయంలో, సహకార సంఘంలో, కస్తూర్బా కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మండల కేంద్రంలో అటవీశాఖ కార్యాలయంలో , కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు వారి వారి కార్యాలయాల్లో ఘనంగా జెండా ఆవిష్కరించారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వివిధ పార్టీల గ్రామ స్థాయి ప్రెసిడెంట్‌లు జెండా ఎగరవేసి వందనం స్వీకరించి తెలంగాణ గీతాన్ని ఆలపించారు.

**విద్యార్థులకు తహసీల్దార్ బహమతులు ప్రధానం :**

స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ తోట రవీంధర్, ఆశ్రమ పాఠశాల, కస్తూర్బా విద్యార్థులకు బహమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ బాగా చదువుకొని విద్యావంతులు కావకాలని సూచించారు. ఈ కార్యక్రంలో పోలీసులు, సీఆర్‌పిఎఫ్ సిబ్బంది గౌరవ వదనం చేశారు. ఆర్ఐ సాంబయ్య, శ్యామ్, వీఆర్‌ఏ రాంబాబు, రవి, నాగేశ్వరరావు, సిబ్బంది చందు, వివిధ పార్టీల నాయకులు, పాత్రికేలు తేనేటి విందు ఇచ్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బుచ్చయ్య, శెట్టిపెల్లి రామకృష్ణ, కంప్యూటర్ రాజేందర్ సేలందించారు. అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడలలో గెలుపొందిందిన సందర్భంగా బహుమతులు అందజేశారు.



# ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

*ఏటూర్‌నాగారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:*





మండల కేంద్రంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్థానిక ఐటిడీఏ కార్యాలయంలో గురువారం పీవో చిత్రా మిశ్రా గాంధీజీ చిత్ర పటానికి పూల మాలలు మాలలు వేసి ఘన నివాళులు అర్పించి జాతీయ జెండా ఆవిష్కరించారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ తాజుద్దీన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జగదీశ్వర్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో రామలక్ష్మీ, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అబ్జల్ పాషా, జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి అజ్మత్ ఖాన్, మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు బచ్చు సతీష్, పీఎసిఎస్ కార్యాలయంలో అ ధ్యక్షుడు కూనూరు అశోక్ గౌడ్, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, వైజంక్షన్ నందు బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో అ ధ్యక్షులు గాడిచర్ల శేఖర్ మరియు పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## విద్యార్థులకు డిస్నరీలు పంపిణీ చేసిన ఉపాధ్యాయుడు

*ఏటూర్‌నాగారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ఆకులవారి వారి ఘన్‌పూర్ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు)లో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి బధిలీ పై వెళ్తున్న ఉపాధ్యాయుడు కె. చెంచయ్య పాఠశాల విద్యార్థులకు రూ. 3500 విలువగల డిస్నరీలను బహుకరించారు. తాను బధిలీపై వెళ్తున్నా తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనే ఉద్దేశంతో 9వ తరగతి విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా డిస్నరీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు సతీష్‌కుమార్, ఉపాధ్యాయులు సమ్మయ్య, సాంబయ్య,ఉషారాణి, స్రవంతి, అరుణ, ప్రభ, అర్చన, ,నిర్మల, తులసి, చంద్రకళ, సుశీల, శ్యామలత, కృష్ణమూర్తి, సత్యనారాయణ, శంకర్ నారాయణ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందిన పంచాయతీ కార్యదర్శి హేమంత్ గౌడ్..

**గణపురం, ఆగస్టు 15, ప్రభాతవార్త** గణపురం మండలంలోని బుద్ధారం గ్రామ పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్‌కు ఉద్యోగిగా అవార్డు పొందారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రంలో భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న హేమంత్ గౌడ్‌కు మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, పలువురు అభినందనలు తెలిపారు.

# కనుమరుగుతున్న వరంగల్ బిఈడి కళాశాల

**- త్రిశంకు స్వర్గంలో 200 మంది శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు.**
**- శిథిలమైన 70 ఏళ్ల భవనం ఎప్పుడే కూలుతుందో అని భయం గుప్పిట్లో విద్యార్థులు**
**- వేతనాల కోసం అతిథి టీచర్ల ఎదురుచూపు**
**- గురువులను పట్టించుకోని ప్రభుత్వాలు**

*హనుమకొండ ఎడ్యుకేషన్ ఆగష్టు 15, ప్రభాతవార్త :*

వరంగల్ బిఈడి కళాశాల ఆపేరు వింటనే ఎంతో మంది విద్యార్థులకు విద్యను బోధించే గురువులు గుర్తుకోస్తారు. 70 ఏళ్ల కళాశాల చరిత్రలో ఎన్నోవేల మంది ఉపాధ్యాయులుగా పేరు తెచ్చుకున్నారు. ఉత్తర తెలంగాణలో నాలుగు ఉమ్మడి జిల్లాలకు ఉపాధ్యాయ శిక్షణను అందించేకల్పతరువు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ఆచార్య జయశంకర్ సారు కూడా విద్యాబోధన చేసిన చరిత్ర కలిగిన వరంగల్ బిఈడి కళాశాల



ప్రస్తుతం శిథిలమై కనుమరుగ అయ్యే పరిస్థితి దాపురించింది. అందులో ఉపాధ్యాయ శిక్షణ పొందుతున్న బిఈడీ విద్యార్థులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతు న్నారు. 1954లో ప్రారంభమై నేటికీ 70 సంవత్సరాలు పూర్తి చేస్తుకున్న పురాతన కళాశాల భవనం ప్రస్తుతం శిథిలమై అందులో శిక్షణ పొందుతున్న 200 మంది ఉపాధ్యాయ విద్యను అభ్యసిస్తున్న గురువులు మా కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని మా బాధలు తీర్చాలని వినతి పత్రాలు పట్టుకొని గత వారం రోజులుగా అధికారులు ప్రజా ప్రతినిధుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. డిగ్రీలు చదివి విద్యార్థులకు ఉత్తమ ఉద్యమ అందించాలని ఉపాధ్యాయ శిక్షణ పొంది సమాజంలో ఉపాధ్యాయులుగా గౌరవంగా జీవించాలనే ఆశయంతో ఈ విద్యా సంవత్సరంలో బిఎడ్ మొదటి సంవత్సరం 100 మంది ద్వితీయ సంవత్సరం 80 మంది విద్యార్థుఉ ఉపాధ్యాయ శిక్షణ పొందుతున్నారు. అయితే వీరికి అవసరమయ్యేకనీస మౌలిక వసతులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీరికి బోధించడానికి ప్రభుత్వం నుండి రెగ్యులర్ టీచర్లు లేకపోవడంతో గత ప్రభుత్వం అతిథి టీచర్లను నియమించే వారిచేవిద్యా బోధన చేపిస్తుంది. అయితే వారికి కూడా నియామక ఉత్తర్వుల గడువు ముగిసిపోయింది. కొన్ని నెలలుగా వేతనాఉలరాకపోవడంతో వారు కూడా ఇబ్బందులు పడుతూనే మానవత దృక్పథంతో బోధిస్తున్నారు. ఓవ వైపు శిథిలమైన భవనం ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పైకప్పు రెండి నీళ్ళు కారుతున్నాయి. స్లాబుల పెంకులు మీద పడుతున్న బిక్కుబిక్కుమంటూ తరగతి గదుల్లోనే తల దాచుకుంటున్నారు. కనీసం మరుగుదొడ్లకు తలు పులు లేవు వివిధ ప్రాంథాల నుండి వచ్చే విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజు వార్త పత్రికలు చదువకునేందుకు లైబ్రరీ లేదు. కళాశాల ఆవరణ మొత్తం బురదమయంగా మారింది. ఇటీవల వర్షాలకు పెరిగిన పిచ్చి మొక్కతో పాములు, తేళ్ళు ఇతర విషపూరిత ప్రాణులు తిరుగుతూ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.

**180 మంది విద్యార్థులు, 8 మంది అధ్యపకులు :**

ప్రస్తుత విద్యాసంవత్సరంలో 180 మంది విద్యార్థులు ఉపాధ్యాయ శిక్షణ



పొందుతున్నారు.అయితే వీరికి నేషనల్ కౌన్సిల్ ఆఫ్ టెక్నాలజీ ఎడ్యుకేషన్ నిబంధనల ప్రకారం ప్రతి బిఈడీ కళాశాలకువిద్యార్థులకు అవసరమయ్యే తరగతి గదులు, ఫర్నీచర్, లైబ్రరీ బాల బాలికలకు అవసరమయ్యే తరగతి గదులు. ఫర్నీచర్, లైబ్రరీ బాల బాలికలకు ప్రత్యేక టాయిలెట్స్ లాంటి మౌలిక వసతులుతో కానీ ఈ కాలేజీలో ప్రస్తుతం ఎనిమిది మంది అతిథి టీచర్లు మాత్రమే బోధింస్తున్నారు. వీరికి కూడా గత విద్యాసంవత్సరం ముగింపు దశలోనే నియామక ఉత్తరువలో పేర్కొన్న తేదీ ప్రకారం గడువు ముగిసింది. ఈ విద్యాసంవత్సరం వారికి కొత్తగా మళ్లీ నియామక ఉత్తర్వులు ఇవ్వలేదు. దాంతో వారికి వేతనాలు కూడా రావడం లేదు. అయినా మానవత దృక్పథంతో వారు ప్రస్తుత విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారు. అయితే వీరికి సిలబస్ కాకుండా ఆగస్టు 20వ తేదీ నుండి త్రైమాసిక పరీక్షలు నిర్వహించడానికి టైం టేబుల్ కూడా ప్రకటించింది.



దీంతో సరిగా పాఠ్యాలు బోధించకుండా పరీక్షలు ఎలా రాయాలో అర్థం కాక విద్యార్థులు అయోమయంలో ఉన్నారు.

**బీఈడీ కళాశాలను సందర్శిస్తా.. ముఖ్యమంత్రి దృషికి తీసుకువెళ్తా :**

నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే బుధవారం బీఈడీ కళాశాల విద్యార్థులు తమ సమస్యలు తీర్చాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. వెంటనే స్పందిచిన ఆయన అతి త్వరలో స్వయంగా బీఈడీ కళాశాలను సందర్శించి అక్కడి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి కళాశాల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం నాలుగు బీఈడీ కళాశాలలు ఉన్నాయి. 1. హన్మకొండ (ఉత్తర తెలంగాణ), 2. నాగార్జున సాగర్ హైదరాబాద్‌లో రెండు కళాశాలలు ఉన్నాయి. ఈ అన్ని కళాశాలకు టీచింగ్ స్టాఫ్ లేరు. నాన్ టీచింగ్ స్టాప్ అంతంతమాత్రంగానే ఉన్నారు. ముఖ్యంగా బిఈడీ విద్యార్థులకు అవసరమైన నూతన బుక్స్ లైబరీలో లేవు.



ఇది కూడా పాతతే చింతకింది కృష్ణమూర్తి తెలంగాణ అభ్యు దయ వాదుల ఐక్యవేధిక రాష్ట్ర కన్వనర్.

## ఆకట్టుకున్న ఇంటింటా ఇన్నోవేటర్ వినూత్న ఆవిష్కరణ స్టాల్

**-కలెక్టర్ రాహూల్ శర్మ ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఇంటింట ఇన్నోవేటర్ వినూత్న ఆవిష్కరణ స్టాల్‌ను పరిశీలించిన రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహూల్ శర్మ, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ స్టాల్ విశేషంగా ఆకట్టుకున్నది. తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ నిర్వహిస్తున్న ఇంటింటి ఇన్నోవేషన్ ప్రదర్శనకు జిల్లా నుండి 30ఆవిష్కరణలు వచ్చాయని ఆయన తెలిపారు. మహదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన చల్ల ప్రశాంత్ అనే రైతు వారధి పేరు మీద ఎంపవరి ఫార్మర్ విత్ టెక్నాలజీ అనే అంశంపై రైతులకు అందుబాటులో ఉండే టెక్నాలజీని రూపొందించారు. మహదేవపూర్ హైస్కూల్ నుండి నేత్ర అవధానం అనే విసయంలో స్కూల్ నుండి ఇన్నోవేషన్ ఆవిష్కరణ రూపొందించడం జరిగింది. ఈఆవిష్కరణలో మనసులు కళ్లతోటి మాట్లాడుకునే విధంగా వీళ్లు తయారు చేశారు. రేగొండ మండలానికి చెందిన హరిక ఆటోమెటిక్ డ్రగ్ డిస్పెన్సర్ ఆవిష్కరణ తయారు చేశారు. ఇది టాబ్లెట్స్ సమయానికి వేసుకునేందుకు గుర్తు చేయడానికి ఉపయోపడుతుంది. డి.సరిత, సేఫ్టి షూ ఫర్ గర్ల్స్ అనే పరికరం ఆవిఫష్కరణ తయారు చేశారు. ఆడపిల్లలు వాళ్లకి వాళ్లు కాపాడుకునే విధంగా ఈఆవిష్కరణ ఉపయోగపడుతుంది. సుధీర్ కుమార్, టైం కంట్రోలర్ సైరన్ అల్లారం రింగ్ ఇన్ ఫిక్స్డ్ టైం అనే పరికరాన్ని కనుగొన్నారు. ఇది వెహికల్ యాక్సిడెంట్ కంట్రోల్ చేయడానికి ఈఅలారంలా పనిచేస్తుంది. రాజశేఖర్ బెజ్జాల, స్నాక్స్ మేకింగ్ మిషన్ పరికరాన్ని కనుగొన్నారు. ఈపరికరం ద్వారా ఆటోమేటిక్‌గా బజ్జీలు, పునుగులు వేసే విధంగా సులువుగా చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. డి.సరిత, బ్లైండ్‌స్టిక్ పరికరాన్ని కనుగొన్నారు. ఈపరికరం ద్వారా కళ్లు కనబడని వాళ్లు మూడు మీటర్ల దూరంలో ఉన్నటువంటి ఎలాంటి వస్తువునైనా బ్లైండ్ పీపుల్ కళ్లు పనబడని వాళ్లకి ఉపయోగపడుతుంది. ఈసందర్భంగా ఉత్తమ ఆవిష్కరణలు రూపొందించిన ఆవిష్కరణకర్తలను అభినందించారు. కార్యక్రమంలో ఇన్నోవేషన్ సెల్ డిస్టక్ కో-ఆర్డినేటర్ జాడీ నరేందర్, ఈడీఎం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలకు సత్కారం

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న చందా రమణాకర్**

*గీసుకొండ ప్రభాతవార్త*



78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల పౌరశాస్త్రం (సివిక్స్) అధ్యాపకుడు చందా రమణాకర్ ఉత్తమ సేవా పురస్కారాల కింద వరంగల్ జిల్ల కలెక్టర్ డాక్టర్ సత్యశారద చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రమణాకర్ మాట్లాడుతూ తన సేవలు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తోటి ఉపాధ్యాయులు, మిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ,అభినందనలు తెలియజేశారు. ఇదేస్ఫూర్తితో పనిచేసి విద్యార్థులకు కళాశాలకు ఉత్తమ సేవలందిస్తానని చెప్పారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుక సంబరాలు

*గోవిందరావుపేట, ప్రభాతవార్త :*




గోవిదరావుపేట మండలంలో పసర, చల్వాయి, గోవిందరావుపేట అన్ని గ్రామాలలో గురువారం 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ రంగాలకు సంబంధించిన అధికారులు రాజకీయవేత్తలు, ప్రముఖులు స్వతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరై జండా ఆవిష్కరణ చేసి తమ దేశభక్తి ని చాటుకునే విధంగా జాతీయ గీతాన్ని ఆలోపించినారు. అనంతరం గోవిందరావుపేట మండల తహసీల్దార్ కార్యాలయం యందు ఎమ్మార్వో సృజన్ కుమార్, ఎంపీడీవో ఆఫీస్ నందు ఎంపీడీవో కార్యాలయంలో జవహార్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్క రించారు. జవహార్ రెడ్డి జెండా వందనం జరిపి వచ్చిన ప్రముఖులకు స్వీట్స్ పంచి పెట్టినారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామాల ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు.

## రాష్ట్రం ప్రగతి వైపు పయనం సాగిస్తుంది

**-సృష్టించిన సంపదను ప్రజల అభివృద్ధికే కృషి చేస్తున్నాం..**
**-రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య**
**-స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వీరయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య జిల్లాకేంద్రం లోని డా. బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లాలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. బ్రిటీష్ పాలన నుండి మన దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించేందుకు జరిగిన సంగ్రామంలో ప్రాణాలను తృణపాయం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్టం ప్రగతి వైపు పయనం సాగిస్తున్నదని, సంపద సృష్టించడం, సృష్టించిన సంపదను ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి వినియోగించేందుకు కృసి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త :**
గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఇన్స్పెక్టర్ శివకుమార్ జెండా ఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగంతో మనకు స్వాతంత్రం వచ్చిందని వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశానికి సేవ చేయాలని కోరారు.



# డివిజన్లలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని



**పోచమ్మమైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని డివిజన్లతో పాటు రంగశాయిపేట సబ్‌స్టేషన్ వద్ద గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ స్థలంలో జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో భాగంగా స్వాతంత్ర సమరయోధులకు నివాళులు అర్పించి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ దేశం రాష్ట్రం అభివృద్ధి ఉన్నతంగా ఎదగడంలో మనందరం భాగస్వాములవుదామని పేర్కొన్నారు. కులమత ప్రాంత లిం వర్ణ బేధాలు లేకుండా కలిసికట్టుగా ముందుకు సాగుదామని అలాగే స్వరాష్ట్రంలో కేసిఆర్., కెటిఆర్ గత పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించి 10 సంవత్సరాలు వేడుకలను ఘనంగా జరుపుకున్నామని ఈ సందర్భంగా రాష్ట్ర వరంగల్ తూర్పు ప్రజలందరికి మరొకసారి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలు డివిజన్లలో పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో డిప్యూటీ మేయర్ రిజ్వానా శమిమ్ మసూద్, కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మారుపల్ల రవి, టి.రమేష్ బాబు, కుందారపు రాజేందర్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇంచార్జ్ గోరంట్ల మనోహర్, కూచన రమేష్, డి.సీతారాం. ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు ప్రశంస పత్రాలు

### మంత్రి కొండా సురేఖ, పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా

**వరంగల్ క్రైమ్ ఆగస్టు15, ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర్య 78వ దినోత్సవం సందర్భంగా గురువారం ఉత్తమ సేవలు అందించిన పోలీస్ ఉద్యోగులకు హన్మకొండ,వరంగల్‌లలో నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిథుల చేతుల మీదగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. హన్మకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా రాష్ట్ర దేవాదాయఅటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ, ఎంపీ. డాక్టర్ కావ్య, వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా,కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్య చేతుల మీదుగా పోలీస్ విధి నిర్వహనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం ట్రాఫిక్ పోలీస్ రవి కిరణ్, ఈస్ట్ జోన్ డిసిపి కార్యాలయం వరంగల్ వన్నాల రాజులను పోలీస్ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ గొలుసు దొంగలు దొరికారు

### సుబేదారి పీఎస్ పరిధిలో పట్టుబడ్డ ఇద్దరు చైన్ స్నాచర్

### 28 గ్రాముల పుస్తెలతాడు.

### రెండు మొబైల్ ఫోన్లు, మోటార్ సైకిల్ స్వాధీనం

**వరంగల్ క్రైమ్, ఆగస్ట్ 15, ప్రభాతవార్త :** గత కొన్ని రోజులుగా వరంగల్‌లో చైన్ స్నేకింగ్ పాల్పడుతున్న దొంగలను హన్మకొండ పోలీసులు పట్టుకున్నారు. గురువారం హనుమకొండ సుబేదారి పోలీస్ స్టేషన్లో ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడించారు. హనుమకొండ సుబేదారి పిఎస్ పరిధిలోని శ్రీనగర్‌కాలనీలో ఇటీవల మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు ఎత్తుకెళ్లారని స్థానిక సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచనల మేరకుసెంట్రల్ జోన్ డిసిపి సలీమా, అడిషనల్ డిసిపీ రవి,ఏసిపి డేవిడ్ రాజు, సీసీఎస్, ఇన్స్పెక్టర్ అబ్బయ్య, క్రైమ్ టీమ్ సుబేదారి ఇన్స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి సాంకేతిక సమాచారంతో గురువారం పీఎస్ పరిధి వడ్డేపల్లిలో వాహన తనిఖీలో చేస్తుండగా నిందితులు అడ్డూరి సాయికుమార్ మారోజు ప్రేమ్ కృష్ణ అనుమానస్పదంగా వస్తున్న క్రమంలో ఆపే ప్రయత్నం చేయగా వారు తప్పించుకునే ప్రయత్నం చేస్తూ పారిపోతుండగా వారిని పట్టుకొని విచారించగా వారు వడ్డేపల్లిలో చైన్స్ స్నాచింగ్ చేయడానికి వెళ్తున్నట్లు నిందితులిద్దరూ బంగారం షాపులో పనిచేస్తున్నట్లు ఆన్‌లైన్లో మరియు క్రికెట్ బెట్టింగ్‌లలో అలవాటు పడి జల్సాలు చేస్తూ అప్పుల పాలై వచ్చే సంపాదన సరిపోక సులువుగా డబ్బులు సంపాదించేందుకు చైన్ స్నాచింగ్లకు పాల్పడుతూ బంగారు గొలుసులను అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిపారు. శ్రీనగర్ కాలనీలో మహిళ మెడల పుస్తెలతాడు లాక్కెళ్లిన విషయాన్ని చేసిన నేరాన్ని ఒప్పుకున్నారని నిందితులను కస్టడీలోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు. ఎంతో చాకచక్యంగా పట్టుకున్న సుబేదరి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డిని మరియు సిసిఎస్ పోలీసులను ఎసిపి అభినందించారు.



వరంగల్ వార్త

## ఉత్తమ సేవలు అందించిన బల్దియా అధికారులకు ప్రశంసా పత్రాలు

### మంత్రి., మేయర్, కలెక్టర్, కమిషనర్ చేతుల మీదుగా



**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :** భారత సాతంత్ర్య 78వ దినోత్సవ సందర్భంగా గురువారం ఉత్తమ సేవలు అందించిన బల్దియాకు చెందిన అధికారులు సిబ్బందికి హన్మకొండ, వరంగల్‌లలో నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిథులు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. హన్మకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన సాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యమున్సిపల్ కమిషనర్, డా॥ అశ్విని తానాజీ వాకడే చేతుల మీదుగా బల్దియా సూపరిండెంట్ ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డా॥ రాజేష్, డిఎఫ్ ఓ శంకర్ లింగం, హార్టికల్చర్ అధికారి బి. రమేష్, డిప్యూటీ కమీషణర్ (ఖాజీపేట) రవీందర్, శ్రీనిధజ అసిస్టెంట్ మేనేజర్ (మెప్మా) ఎం.సతీష్ సీనియర్ అసిస్టెంట్ ఎం.డి. సమద్ కమ్యూనిటీ ఆర్గనైజర్ (సిఓ) ఆర్.స్వాతి, బల్దియా కమీషనర్ డ్రైవర్ ఎస్‌కే. అఫ్జల్ ప్రశంసా పత్రాలు స్వీకరించారు. వరంగల్ జిల్లా పరిధి ఖిల్లా వరంగల్ ఖుష్ మహల్ ప్రాంతంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిఆ హాజరైన రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ రపజా సంబందాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ డా॥ సత్యశారద, జీడబ్ల్యూఎంసీ కమీషణర్ డా॥ అశ్విని తానాజీ వాకడే వీరి చేతుల మీదుగా బల్దియాకు చెందిన ఇంజనీరింగ్ సూపరిండెంట్ (ఇన్‌చార్జి) కే.రాజయ్య, టిపిఎస్ పి. అవినాష్, జూ.అసిస్టెంట్ అశోక్, కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎం.డి.ఖలీద్ ఆలీ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులకు ఉద్యోగులకు సిబ్బందికి మేయర్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

**వరంగల్ క్రైమ్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం భవనం ప్రాంగణంలో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం పోలీస్ అధికారులు, సాయుధ పోలసులు ఇతర పోలీస్ సిబ్బంది జాతీయజెండాకు గౌరవ వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలపడంతో పాటు చిన్నారులకు స్వీట్లను అందజేశారు.



# అభయ'హస్తం' హామీలు నెరవేరుస్తాం

- ప్రజాసమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం
- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య
- మినీస్టేడియంలో అంబరాన్నంటిన పంద్రాగస్టు సంబురాలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :* ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరుగ్యారంటీలు (అభయహస్తం) హామీలను సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ హయాంలో నెరవేరుస్తామని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం పట్టణంలోని ధర్మకంచ మినీస్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్, జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి, లతో కలిసి బీర్ల ఐలయ్య జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని అన్నారు. పంద్రాగస్టును పురస్కరించుకుని



మూడోవిడత రైతు రుణమాఫీ పథకం కింద అన్నదాతలకు రూ.రెండు లక్షల వరకు మాఫీ చేస్తున్నట్లు కాంగ్రెస్ సర్కార్ ప్రకటించిందన్నారు. అనంతరం ప్రభుత్వం అందించే అభయహస్తం పథకాలైన ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాల అమలుతీరును ఆయన వివరించారు.స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పలు పాఠశాలలకు చెందిన చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను అలరింపచేశాయి. అదేవిధంగా పలు శాఖలకు చెందిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్‌తోపాటు పలువురు అధికారులు సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**- ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు...:**

ఈనెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించిన స్వచ్ఛ పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయిలో మూడు ఉత్తమ గ్రామపంచాయతీలుగా జనగామ నియోజకవర్గంలో చీటకోడూరు, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో చిల్పూరు, పాలకుర్తి నియోజకవర్గంలో పాలకుర్తి ఎంపిక కాగా, ఉత్తమ మూడు మండలాలుగా జనగామ, జఫర్‌గడ్, కొడకండ్లను ఎంపిక చేయగా, జనగామ పురపాలికకు సంబంధించి 4, 6, 15, 16, 25, 28 ఉత్తమ వార్డులను ఎంపిక చేసి సంబంధిత మండల ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారులకు ప్రశంసాపత్రాలను అందచేశారు. అనంతరం ఈనెల 12 నుంచి 14వ వరకు జిల్లాస్థాయిలో నిర్వహించిన క్రీడలు, ఆటల పోటీల్లో మహిళల విభాగంలో చెస్‌లో కె.సంధ్యారాణి, మ్యూజికల్ చైర్‌లో కె.సంధ్యారాణి, లెమన్ అండ్‌స్పూన్‌లో వై.రత్నకుమారి, వందమీటర్ల స్పీడ్ వాకింగ్‌లో ఎం.రాధిక, కబడ్డీలో ఎం.మౌనిక అండ్ టీం, టగ్ ఆఫ్ వార్‌లో పి.అరుణ అండ్ టీం గెలుపొందారు. అదేవిధంగా పురుషుల విభాగంలో లాంగ్‌జంప్-ఎం.ప్రశాంత్, బ్యాడ్మింటన్ -బి.హరీష్ అండ్ కె.శ్రీకాంత్, వాలీబాల్ వి.అశోక్ అండ్ టీం, వంద మీ.రన్‌లో బి.రేవంత్, కబడ్డీ ఎం.సోమల్లు టీం, టగ్ ఆఫ్ వార్‌లో శ్రీధర్ టీం, క్రికెట్‌లో జనగామ డివిజన్‌లు గెలుపొందగా వీరికి మెడల్స్‌తోపాటు కప్పులను అందచేశారు. అనంతరం స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద రూ.25కోట్ల చెక్కును స్త్రీనిధి కింద రూ.2కోట్ల చెక్కును, మెప్మా నుంచి రూ.7.36కోట్ల చెక్కులను మహిళలకు అందచేశారు. అనంతరం వివిధ శాఖల వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమ వివరాలను అడిగి తెలుసుకొని వారిని ఎంతగానో అభినందించారు. అలాగే వ్యవసాయ శాఖ వారు ఏర్పాటు చేసిన పొలాలకు పురుగుమందు పిచికారి విధానాన్ని డ్రోన్‌ద్వారా స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

### శ్రీకాంత్‌ను కలిసి మందకృష్ణ మాదిగ



*దేవరుప్పుల, ఆగష్టు 15 ప్రభాతవార్త :* ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనంతరం ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ బీఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శ్రీకాంత్‌గౌడ్ మందకృష్ణకు శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ను స్థాపించి పట్టువదలకుండా తానుచేసిన ఉద్యమం వలన వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా జడ్జిమెంట్ రావడం మందకృష్ణ కృషి మాత్రమేనని, 30సంవత్సరాలుగా మందకృష్ణ చేసిన ఉద్యమాలకు ఫలితం దక్కిందని, తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడిన సమయంలో నాటి బీఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం కూడా తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని తనకు గుర్తుచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గూడూరు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### కోడూరు శివకుమార్ ఆర్థికసాయం

*బచ్చన్నపేట, ఆగష్టు 15 ప్రభాతవార్త :* మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన పాశికంటి హేమలత ఆరోగ్యపరిస్థితి బాగోలేక ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని సామాజికసేవా కార్యకర్త కోడూరు శివకుమార్ గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా హేమలత కుటుంబ సభ్యులు శివకుమార్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో తాటికొండ రామాంజనేయులు, తెలుశ్రీనివాస్, చెవిటి శ్రీకాంత్, ఎండి.ఇమ్రాన్, బింగి భరత్, కుందారం గోపాల్ పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

*జనగామ టౌన్, ఆగష్టు 15 ప్రభాతవార్త :* జనగామ జిల్లాకేంద్రంలో పలుచోట్ల స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చైర్‌పర్సన్ పోకల జమున జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుతోపాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా జనగామ డీసీపీ కార్యాలయంలో డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ పార్థసారథి, సర్కిల్ కార్యాలయంలో సీఐ దామోదర్‌రెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఎస్ఐలు, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. పట్టణ కార్యదర్శి మూలక రాకేష్; రాష్ట్ర కార్యవర్గసభ్యులు గుంటుపల్లి కారినతక్, నితీష్, మండల కన్వీనర్ మహేందర్, గణేష్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు. ఏబీవీ హైస్కూల్‌లో స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ హరిశ్చంద్రగుప్తా జాతీయ జెండా ఎగురవేశారు. హెచ్ఎం శోభన్, కొత్తూరు వాసు, నాగరాజు, నర్సింహారెడ్డి పాల్గొన్నారు. జనగామ చాంబర్ఆఫ్ కామర్స్ కార్యాలయంలో చాంబర్ గౌరవ అధ్యక్షులు పజ్జూరి గోపయ్య జాతీయ జెండా ఎగురవేశారు. పజ్జూరి జయహరి, హరిశ్చంద్రగుప్తా, రామిని రాజేశ్వర్ ద్వారకదాస్, బజాజ్ గంటి ముత్తయ్య, వెంకటేశ్వర్లు,చంద్రశేఖర్ పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని అన్నిగ్రామాలు, జిల్లాకేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు విద్యాసంస్థలు, యూనియన్ సంస్థలు ఆయా కార్యాలయలలో జాతీయ



జెండాలను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు.

**- రఘునాథపల్లిలో...:**

మండలకేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మండల తహసీల్దార్ కార్యాలయంలో యుగంధర్, మండల పరిషత్‌లో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సీఐ కార్యాలయంలో ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నరేష్‌యాదవ్, ఐకేపీలో ఏపీఎం సారయ్య జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ సంస్థలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**-పాలకుర్తిలో...:** పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ శ్రీనివాస్‌జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రజలందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**-బచ్చన్నపేటలో...:**



మండలకేంద్రంతోపాటు మండలపరిధిలోని 26గ్రామపంచాయతీలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ఫణికిషోర్, ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి వినోద్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సతీష్, పాక్స్‌లో చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, ఆస్పత్రిలో డాక్టర్ శ్రీనివాస్, పశు ఆరోగ్య ఆస్పత్రిలో డా.నాగప్రసాద్, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏవో విద్యాకార్‌రెడ్డి, ఐకేపీ ఆధ్వర్యంలో ఏపీఎం నాగేశ్వర్‌రావు, కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రిన్సిపాల్ గీత, మోడల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ క్రిష్ణవేణి, సెంట్రల్‌బ్యాంక్‌లో మేనేజర్ శంకర్, ఏపీజీవీబీ బ్యాంక్‌లో గురుప్రీత్‌సింగ్, విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ఏఈ రాజ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, చౌరస్తాలో మహాత్మాచారి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గంధమాల నరేందర్, బీజేపీ మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్, టీడీపీ ఆధ్వర్యంలో అల్లాదుర్గం వెంకటేశ్వర్లు, సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మండల ఇన్‌చార్జి మంచ విజేందర్, ఎమ్మార్పీఎస్ అల్వాల నరసింహారావు, ఆయా గ్రామాలలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు యువజనసంఘాల సభ్యులు, కులసంఘాల సభ్యులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

**- తరిగొప్పులలో...:** తరిగొప్పుల మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్వో కార్యాలయంలో తహసీల్దార్ నాగేశ్వర చారి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఆలేటి దేవేందర్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అయ్యల శ్వేత, వివిధ రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ, బీఆరెస మండల అధ్యక్షులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**- చిల్పూరులో...:** చిల్పూరు మండలకేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో తహసీల్దార్ సరస్వతి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నవీన్‌కుమార్, శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ముఖ్య అర్చకులు రవిందర్‌శర్మ, రంగనాథ్ , వివిధ రాజకీయ పార్టీలు, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు,యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# డివిజన్‌లో రెపరెపలాడిన ముప్వెన్నల జెండా

నర్సంపేట, ఆగష్టు 15, ప్రభాతవార్త

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బుదవారం నర్సంపేట డివిజన్‌లో మూడు రంగుల జెండా రెపరెపలాడింది. డివిజన్‌లోని ఆయా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేటు కార్యాలయాలు రాజకీయ పార్టీ కార్యాలయాలపై జెండాలను ఎగురవేశారు. ఇందులో భాగంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్ జెండావిష్కరించగా ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ పాలాయి శ్రీనివాస్ జెండా ఆవిష్కరించగా మార్కెట్ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహసీల్దార్ జెండావిష్కరించారు. ఆర్డీవో కార్యాలయంలో ఏవో జెండావిష్కరించగా డివిజన్ పోలీసు కార్యాలయంలో ఏసీపీ కిరణ్‌కుమార్ జెండావిష్కరించారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. స్థానిక పోలీస్టేషన్‌లో సిఐ రమణమూర్తి జెండా ఆవిష్కరించారు. ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ నరేష్‌రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ పట్టణంలోని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ చేశారు. టిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, రూరల్ కార్యాలయంలో నామాల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ జెండా ఆవిష్కరణ చేయగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ నవీన్, స్థానిక సొసైటి ఆధ్వర్యంలో చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, వాసవి కళ్యాణమండపంలో సింగిరికొండ మాధవశంకర్, బట్టల వర్తక సంఘం ఆధ్వర్యంలో కూచన రవీందర్ జెండా విష్కరణ చేయగా రామాలయం పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయురాలు శోభ పతాకావిష్కరణ చేశారు. అదేవిధంగా పట్టణంలోని విజడమ్ పాఠశాలలో పాఠశాల డైరెక్టర్ జావిద్, గురిజాల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు రామచంద్రరావు, బిట్స్ కళాశాలలో చైర్మన్ డా.రాజేంద్రప్రసాద్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ ఎ.గిరిదర్ జెండావిష్కరించారు. సిపిఎం పార్టీ గుడిసెలు వేసిన కాకతీయ నగర్ ఏరియాలో సిపిఎం పార్టీ పట్టణాధ్యక్షుడు హన్మకొండ శ్రీధర్, అంబేద్కర్ గరీబ్‌గుడిసెలలో దళితరత్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్‌లు జెండావిష్కరించారు.

**నల్లబెల్లిలో.....:**78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాకేష్, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో నర్సింహమూర్తి, పోలీస్టేషన్‌లో ప్రశాంత్‌బాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అధ్యక్షులు చెట్టుపల్లి మురళీధర్‌రావులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా పంచాయతీలలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఆయా పార్టీ కార్యాలయాలు, పార్టీ మండల అధ్యక్షులు, కుల సంఘాల ఆధ్వర్యంలో పథాక ఆవిష్కరణ చేపట్టారు. మొత్తగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో జాతీయ జెండా రెప రెపలాడింది. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షుడు మిట్టగడపల సాంబయ్య, గ్రంధాలయంలో ఇంచార్జి రాపాల లక్ష్మీనారాయణ పతాకావిష్కరణ చేశారు.



**నెక్కొండలో.....:**78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం రోజున మండల వ్యాప్తంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజ్‌కుమార్ జెండా ఆవిష్కరించారు. నెక్కొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ పోలీసు స్టేషన్లో జెండా ఆవిష్కరణ చేపట్టడం జరిగింది. మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్లు, ప్రజాప్రతినిధులు అందరు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకల్లో పాల్గొన్నాయి. ముఖ్యంగా ఆయా పాఠశాలల్లోని చిన్నారులు స్వాతంత్రోద్యమ నాయకుల వేశాదారణలతో పలువురిని అలరించడంతో పాటు జాతీయ జెండాలను చేతబూని గ్రామ పురవీదుల గుండా నినాదాలు చేస్తూ దేశభక్తిని చాటారు. పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**ఖానాపురంలో.....:**మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఖానాపురం పోలీస్టేషన్‌లో ఎస్ఐ రఘుపతి, పిఎసిఎస్‌లో ఓడిసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఖానాపురం గ్రామ పంచాయతీలో స్పెసల్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, వెటర్నరి ఆసుపత్రిలో డాక్టర్ శ్రీలక్ష్మి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో బోగ శ్రీనివాస్, తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్వో కిరణ్‌కుమార్‌తో పాటు అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో స్పెసల్ ఆపీసర్లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

**చెన్నారావుపేటలో.....:**భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఫణికుమార్, పోలీస్టేషన్‌లో ఎస్ఐ అరుణ్, మండల పరిషత్‌లో ఎంపిడివో శ్రీవాణి, ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి సరోజ, కస్తూర్బా గురుకులంలో స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ జోగానంద్, రైతు వేదికలో ఏఈవో స్మిత, చెన్నారావుపేట, అమీనాబాద్ సొసైటీల్లో చైర్మన్లు సత్యనారాయణరెడ్డి, రవి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గోపాల్‌నాయక్, బిఆర్ఎస్ కార్యాలయంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు సాంబయ్య, మండల సమాఖ్యలో ఏపీఎం ఈశ్వరయ్య, సిద్దార్థ గురుకులంలో కరస్పాండెంట్ కంది గోపాల్‌రెడ్డి, జాగృతి విద్యానికేతన్‌లో కరస్పాండెంట్ సత్యనారాయణ జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే భవన నిర్మాణ హమాలీ, ఆటో యూనియన్‌తో పాటు అన్ని గ్రామపంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతి కార్యదర్శులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

**దుగ్గొండిలో.....:**మండలంలోని వివిధ గ్రామాల్లో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు. మండల కేంద్రం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్వో రవిచందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో డాక్టర్ అరుందతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రశాంతి మహిళా సమాఖ్య భవనంలో ఏపీఎం రాజ్‌కుమార్ జెండాను ఆవిష్కరించారు. దుగ్గొండి ఎస్‌బిఐ బ్యాంకులో బ్యాంకు మేనేజర్ దాసునాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక ప్రాథమిక వయవసాయ సహకార సంఘంలో సొసైటి చైర్మన్ బట్టుపైడి జాతీయ జెండాను ఆవిష్కరించారు. నాచినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహ్మదాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు ఎడెల్ల బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు ఎలగొండ రామస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మల్లంపల్లి హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. నాచినపల్లి హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొగర్రాయి హైస్కూల్‌లో ప్రదానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కిరణ్‌రాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

## నర్సంపేట ఎంపిడివోకు ఉత్తమ అవార్డు

నర్సంపేట,ఆగష్టు 15, ప్రభాతవార్త



నర్సంపేట మండల పరిషత్ అధికారి అంబాల శ్రీనివాసరావుకు ఉత్తమ అవార్డు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలను పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్యశారదాదేవి చేతుల మీదుగా ఎంపిడివో అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు.

## నల్లబెల్లి మహిళా సమాఖ్య జిల్లాలోనే ఫస్ట్

నల్లబెల్లి, ఆగష్టు 15, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల మథర్‌థెరిస్సా మహిళా సమాఖ్య మహిళలకు ఇచ్చే రుణాలు, వసూళ్ల గ్రామైఖ్య సంఘాలలో అనునిత్యం కొనసాగించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలువడంతో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మికి, పాలకమండలికి జిల్లా కలెక్టర్ సత్యశారద చేతుల మీదుగా అందజేశారు. మండల సమాఖ్యను జిల్లాలోనే మొదటి స్థానంలో ఉంచిన అధ్యక్షురాలు భాగ్యలక్ష్మింతో పాటు, పాలకమండలి సభ్యులను సిబ్బందిని మండల ప్రజలు అభినందించారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ఎన్నికల గుణపాఠంతో కేంద్ర పంటల మద్దతు ధర చట్టం చేయాలి

**-ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్**

నర్సంపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం గత ఎన్నికల ఓటమి గుణపాఠాన్ని గుర్తుంచుకొని రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టాన్ని తీసుకురావాలని గత ప్రభుత్వంలో చేసిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని అఖిలభారత కిసాన్ ఫెడరేషన్(ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. గురువారం నర్సంపేటలోని స్థానిక ఓంకార్‌భవన్‌లో ఏఐకేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి మోడి ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వ విధానాలతో దేశీయ వ్యవసాయ సంశోభంతో కూరుకుపోయి రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఉత్పత్తి ఖర్చులు నాలుగింతలు పెరిగితే రైతులు పండించిన పంటల ధరలు మాత్రం తగ్గుతున్నాయని రైతులకు అండగా నిలవాల్సిన మోడి ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు వ్యవసాయాన్ని కట్టెపెట్టే విధంగా చర్యలు చేపడుతున్నదని గతంలో పెద్ద ఎత్తున ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్యమాలు చేపడితే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వెనక్కి తగ్గిన మోడీ ప్రభుత్వం నేటికీ ఈ చట్టాలను విధానాలను ఉపసంహరించుకోకుండా ముందుకు సాగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో గత మెజార్టీని తగ్గించి ఒంటరిగా అధికారంలోకి రాకుండా బిజెపి మోడీని తగిన విధంగా గుణపాఠం చెప్పిన బిజెపి మోడీ ప్రభుత్వానికి చలనం లేకుండా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహ్మద్ ఇస్మాయిల్, కుసుంబ బాబురావు, రాష్ట్ర నాయకులు నాగెల్లి కొమురయ్య, జిల్లా కోశాధికారి సింగతి మల్లికార్జున్, కేశెట్టి సదానందం, గోనె రాంచందర్, బుడిమె సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకోవాలి

నల్లబెల్లి, ఆగష్టు 15, ప్రభాతవార్త

విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మేడపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి సూచించారు. గత సంవత్సరం 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు రూపేనా పారితోషికాన్ని అందించే కార్యక్రమం గురువారం చేపట్టారు. మేడపల్లి గ్రామానికి చెందిన వీడియాల సూడమ్మ గోపాల్‌రావు స్మారకార్థం వారి కుమారులు విడియాల గీత సుధాకర్ దంపతులు అమెరికా దేశంలో స్థిరపడి పుట్టిన ఊరుపై మక్కువతో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయాలనే ఆలోనతో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్తులకు గత 12 సంవత్సరాలుగా నగదు రూపేనా పారిత్తోశికం అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇలా పేద విద్యార్థులను ప్రోత్సహించే విధంగా దాతలు పారిత్తోశికం అందజేయడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు, దాతలైన విడియాల గీత సుధాకర్‌లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*భూపాలపల్లి, ఆగస్టు15, ప్రభాతవార్త*

78వ స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని భూపాలపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి జాతీయ పతాకంను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి, కమీషనర్ రాజేశ్వర్, కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ మెంబర్లు, సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని కృష్ణాకాలనీ పద్మశాలీ పరపతి సంఘం ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అద్యక్షులు భాగవతం బిక్షపతి జాతీయ పతాకంను ఎగురవేయగా నాయకులు బీమనాదుని సత్యనారాయణ, ఎలగొండ రాజేంద్రప్రసాద్, అడ్డగట్ల శ్రీధర్, పేరాల రవి, పాసికంటి శ్రీనివాస్, శేఖర్‌నానీ, షేరు కుమారస్వామి, నర్సయ్య తదితరులు హాజరయ్యారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బ్రాంచీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ పతాకంను బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య ఆవిష్కరించగా నాయకులు కాగితపు సురేష్, రవితేజ, వెంకట్రాజం, సుంకరి గోవర్ధన్, సడవలయ్య, బాలయ్య, ఆరెల్లి బాపు, మిణుగు రవి పాల్గొన్నారు. సుభాస్‌కాలనీ సుభాస్‌చంద్రబోస్, మహాత్మగాంధీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ పతాకంను బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అద్యక్షులు దొంగల



రాజేందర్ ఆవిష్కరించగా నాయకులు బట్టు రవి, కంబాల రాజయ్య, తాండ్ర హరీష్, సాగరాచారి, అనిల్, కార్తీక్, నాంపల్లికుమార్, నాగరాజు, రాజు, సంతోష్ పాల్గొన్నారు. పట్టణంలోని సింగరేణి సివిల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రసిడెంట్ బడితెల స్వామి జాతీయ పతాకంను ఆవిష్కరించగా నాయకులు గంట దేవేందర్‌రెడ్డి, జాడి తిరుపతి, బట్టు శ్రీనివాస్, పెరుమాళ్ల చంద్రమౌళి, నాగవెల్లి రాజలింగమూర్తి, కుంభం శ్రీనివాసరెడ్డి, గోగుల శ్రీనివాసరెడ్డి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని ఐఎన్‌టియుసి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య జాతీయ పతాకంను ఆవిష్కరించారు. సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) బ్రాంచీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ జండాను బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ వెలబోయిన సుజేందర్ ఆవిష్కరించగా ముఖ్య అతిధిగా కేంద్ర కమిటీ వర్కింగ్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ హాజరు కాగా నాయకులు పాండ్రాల మల్లేష్, ఈర్ల సదానందం, అల్లం శ్రీనివాస్, రాజకుమార్, బర్ల నారాయణ, రఘుపతిరెడ్డి, ఓరం లక్ష్మణ్, పని రమేష్, శ్రావన్‌కుమార్, దామోదర్‌రావు, రవికుమార్, కడారి శంకర్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షులు కట్టా రాంచంద్రమూర్తి జాతీయ పతాకంను ఆవిష్కరించగా కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పగడాల ఐలయ్య, నాయకులు గాధం పోచయ్య, లావుడ్యా రాంనాయక్, కట్ల రమణారెడ్డి, ఠాకూర్ విక్రం సింగ్, పుప్పాల రామారావు, పి నారాయణరెడ్డి, జూనుతుల రవీందర్‌రెడ్డి, బిక్కనూరి లక్ష్మణ్‌రావు, రామన్న, ధన్‌సింగ్, సత్యనారాయణరెడ్డి, అంజన్న, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు. ఏఐటియుసి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ పతాకంను సెక్రటరీ జనరల్ కొరిమి రాజ్‌కుమార్ ఆవిష్కరించగా నాయకులు మోటపలుకుల రమేష్, సుధాకర్‌రెడ్డి, చంద్రమౌళి, క్యాతరాజు సతీష్, మాతంగి రాంచందర్, కుడుదుల వెంకటేష్, సోత్కు ప్రవీణ్‌కుమార్, వేముల శ్రీకాంత్, నేరేళ్ల జోసఫ పాల్గొన్నారు.

## ఘనంగా స్వతత్ర దినోత్సవ వేడుకలు

*టేకుమట్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త*



టేకుమట్ల మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో స్థానిక పోలీస్ స్టేషన్ స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో ప్రాథమిక పాఠశాలలో, జెడ్పిపిఎస్ఎస్ పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం ఆద్వర్యంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టేకుమట్ల తాహశీల్దార్ మాట్లాడుతూ ఎదరో అమరవీరుల త్యాగ ఫలితంగానే మన దేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. వచ్చిన స్వతంత్రాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అనిత, ఎంపిఓ సురేష్, ఎస్సై ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనల రవీందర్, మండల ఉపాధ్యక్షులు మాధం కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, మండల నాయకులు తోట గట్టయ్య, జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్ మాజీ సర్పంచులు పండుగ శ్రీనివాస్, వంగ శ్రీలత కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పంచాయితీ కార్యదర్శిగా స్వామి

*టేకుమట్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త*

ఉత్తమ పంచాయితీ కార్యదర్శిగా మండలంలోని ఎంపేడు గ్రామ పంచాయితీ కార్యదర్శి ఎంబాడి స్వామి ఎంపికైయ్యారు, స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉద్యోగాలను ఎంపిక చేసి అవార్డులు అందించారు. కాగా టేకుమట్ల మండలం నుంచి ఎంపేడు గ్రామ కార్యదర్శి ఎంబాడి స్వామి ఎంపిక అయ్యారు. కాగా గురువారం జిల్లా కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.



## మేదరి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షునిగా పాడి రాజయ్య

**-జిల్లా ముఖ్య సలహాదారులుగా కూచనపల్లి రాజయ్య**

*భూపాలపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త*



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మేదరి సంఘం గౌరవ అధ్యక్షునిగా పాడి రాజయ్య, జిల్లా ముఖ్య సలహా దారులుగా కూచన పల్లి రాజయ్యలను జిల్లా సంఘం, జిల్లా అనుబంధ సంఘాలతో పాటు జిల్లాలోని అన్ని మండలాల కమిటీ సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు జిల్లా అధ్యక్షులు గైని రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది ఫృధ్వీలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మేదరి సంఘం బలోపేతం కోసం సంఘాలను మరింత బలోపేతం చేస్తూ సంఘాల నాయకత్వానికి సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. కులసంఘ సీనీయర్ నాయకులుగా తమ అనుభవాలను వ్యక్తం చేసుకుంటూ కమిటీ సభ్యులతో పాటు, కుల బంధువులందరికీ చేదోడువాదోడుగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గైని రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది ఫృధ్వీ, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పిల్లి రాజలింగు, జిల్లా ఉపాధ్యక్షులు రేపాల మోహన్, జిల్లా గౌరవ అధ్యక్షులు పాడి రాజయ్య, జిల్లా ముఖ్య సలహాదారులు కూచనపల్లి రాజయ్య, లీగల్ అడ్వయిజర్ రేపాల సంతోష్ కుమార్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు బూర పద్మ, ప్రధాన కార్యదర్శి రేపాల వెంకటమ్మ, ఉపాధ్యక్షురాలు పాడి సరోజన, ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల రాజు, భూపాలపల్లి, గణపురం మండలాల అధ్యక్షులు గైని చంద్రశేఖర్, చంద ప్రసాద్, భూపాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి, ప్రచార కార్యదర్శి మస్న సంపత్, శేర్ల రమేష్, కాటారం మండల ప్రధాన కార్యదర్శి, కోశాధికారి మధిర రమేష్, రేపాల రాజేశ్వర్, రేపాల శంకర్, రేపాల రాజయ్య, మధిర వెంకటేశ్వర్లు, వలిపిరెడ్డి చంద్రశేఖర్, కొంటు రాజలింగు, నరేందర్ పాల్గొన్నారు.






**జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ**

## కేటికే 6వ గనిలో పతాకావిష్కరణ

*భూపాలపల్లి, ఆగస్టు15, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గనిలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గని ఆవరణలో జరిగిన వేడుకల్లో భాగంగా జాతీయ పతాకంను గని మేనేజర్ రామ్ భరోస్ మెహతో ఆవిష్కరించారు. అనంతరం గని మేనేజర్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ప్యానల్ ఇంచార్జీ మహేందర్, ఇంజనీర్ అరుణ్, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కేటికే 1వ గని ఫిట్ సెక్రటరీగా సదానందం

*భూపాలపల్లి, ఆగస్టు15, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా కేటికే 1వ గని ఏఐటియుసి ఫిట్ సెక్రటరీగా ఆత్మకూరి సదానందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని కోమురయ్య భవన్‌లో గురువారం జరిగిన సమావేశంకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, బ్రాంచీ సెక్రటరీ మోటపలుకుల రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గతంలో ఫిట్ సెక్రటరీగా పనిచేసిన మాటేటీ శ్రీనివాస్ అనారోగ్య కారణాలతో ఉండగా నూతనంగా ఫిట్ సెక్రటరీగా ఆత్మకూరి సదానందంను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి శ్రీనివాస్, మాతంగి రాంచందర్, గురుజపల్లి సుధాకర్‌రెడ్డి, నూకల చంద్రమౌళి, తాళ్ల పోషం పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

*భూపాలపల్లి, ఆగస్టు15, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకంను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఎంతో మంది త్యాగాల ఫలితమే నేడు భారత స్వాతంత్ర్య దినోత్సవమని, బ్రిటిష్ పాలకుల నుంచి భరతమాతకు విముక్తి కలిగిన రోజని అన్నారు. నాటి నుంచి నేటి వరకు ప్రతి ఏటా దేశ వ్యాప్తంగా ఘనంగా వేడుకలను జరుపుకుంటున్నామని అన్నారు. స్వాతంత్ర్యం సిద్దించిన అనంతరం దేశం అన్ని రంగాల్లో ప్రధాన పాత్ర పోషించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి సారద్యంలో ప్రజా పాలన సాగుతుందని, అన్ని రంగాల్లో ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ముస్లీం మైనార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త*



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో గల మసీద్ వాడలో మసీద్ ఎదురుగా ఉన్న స్థలంలో కాటారం ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముస్లిం మైనార్టీ మత పెద్దలు షేక్ అమీర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మత గురువు మీర్జా సిద్దిక్ బేగ్, మత పెద్దలు షేక్ అమీర్ మాట్లాడుతూ 78వ స్వాతంత్ర్య దినోత్సం ప్రతి ఇంట పండగ వాతావరణం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**-ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**
**-జెండాను ఎగురవేసిన ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**
**-స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించిన ప్రజాప్రతినిధులు**
**-ఆకట్టుకున్న చిన్నారుల వేషాధారణలు, నృత్యాలు**

మహబూబాబాద్ ఆగస్టు15,(ప్రభాతవార్త)





78వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లాకేంద్రంలోని స్థానిక ఎన్టిఆర్ స్టేడియంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ జెండాను ఎగురవేయగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపి పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళినాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్‌కు పోలీస్ గౌరవవందనం స్వీకరించారు. స్వాతంత్ర్య సమరయోధులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్య సిద్ధించిందని అన్నారు. వారి సేవలను ఎన్నటికి మరువరాదన్నారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యాశాఖ, వైద్యఆరోగ్యశాఖ, మహిళా శిశుసంక్షేమశాఖ, బాలరక్ష, మహిళా శిశుసంక్షేమశాఖ, జిల్లాగ్రామీణ అభివృద్ధిశాఖ, గిరిజన సంక్షేమశాఖ, వ్యవసాయ ఉద్యానవనశాఖ, రోడ్డు రవాణా సంస్థ శకటాల ప్రదర్శన, పోలీస్, హార్టికల్చర్ సెరికల్చర్, వ్యవసాయ, డిఆర్‌డిఏ, పశుసంవర్ధకశాఖ, సివిల్ ఎక్సైజ్‌శాఖ, మిషన్ భగీరథ, మత్స్యశాఖ, వైద్యఆరోగ్యశాఖల స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన పలు శాఖలకు చెందిన 122మంది అధికారులకు అవార్డులు ప్రధానం చేశారు. ఉత్తమ సేవలకు గాను జిల్లా అధనపు కలెక్టర్ లేనినవత్స వటోప్పో, డేవిడ్, ఆర్డీవో అలివేలుకు అవార్డులు ప్రధానం చేశారు.





## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో స్వాతంత్ర్య వేడుకలు

మహబూబాబాద్ నెహ్రుసెంటర్,ఆగస్టు15,(ప్రభాతవార్త)



భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, కాలేజ్ ప్రిన్సిపల్ ఎం.లీలాతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మహనీయుల మార్గాల్లో నడువాలని, తల్లిదండ్రులు, గురువుల పేరు నిలబెట్టే విధంగా మంచి క్రమశిక్షణతో విద్యార్థులు నడుచుకోవాలని సూచించారు. బావితరాల్లో వారి సేవలు దేశానికి ఉపయోగించాలని, దేశం కోసం ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు చదువే ఆధారమని చదువును నిర్లక్ష్యం చెయొద్దన్నారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

మహబూబాబాద్,ఆగస్టు15,(ప్రభాతవార్త)



భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక డిసిసి కార్యాలయంలో జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌లతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి సేవలను ఎన్నటికి మరువరాదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని పూర్తి అయ్యాయయని ఈ రోజు సభలో వైరా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.2లక్షల రుణమాఫిని ప్రకటిస్తారన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్క బీదవారికి సంక్షేమ పథకాలు అందజేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ఇప్పటికే వేల ఉద్యోగాలు భర్తీ చేశామని రానున్న రోజుల్లో రాష్ట్రంలో నిరుద్యోగం లేకుండా చేయడమే తమ లక్ష్యం అన్నారు. నేటి యువత స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయ్‌చందర్, దస్రునాయక్, ఘనపురం అంజయ్య, ఎం.డి హరుణ్, శ్రీనివాస్, రవి, విజయ, సత్యమనోరమ, పద్మ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బోజనం పేట్ల అందజేత

మహబూబాబాద్,ఆగస్టు15,(ప్రభాతవార్త)

భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ డాక్టర్ రాము సహకారంతో మండలంలోని మాధవపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణ ఆధ్వర్యంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు రూ.10వేల విలువ చేసే భోజనం పేట్లు,గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాము మాట్లాడుతూ ఈ యేడాది పదోవ తరగతి పరీక్షల్లో 10/10శాతం గ్రేడ్ సాదించిన వారి ఉన్నత చదువుల నిమిత్తం ఆర్థిక సహాయం చేస్తామని హామి ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ దాతృత్వం అనేది మానవుని గొప్ప గుణం అని ఆది దేవుడిచ్చిన వరం అన్నారు. మా పాఠశాలను ఎన్నుకొని బడుగు బలహీన వర్గాల పిల్లలకు సాయం చేస్తున్నందున పాఠశాల తరుపున ఆసుపత్రి యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న, వీరన్న, అమ్మదాస్, కామాక్షి, శైలజ, ఉపాధ్యాయ బృందం స్నేహలత, నాగయ్య, సౌభాగ్య, చంద్రశేఖర్, రమాదేవి, గ్రామపెద్దలు అంజయ్య, రాజేందర్, లింగన్న, ఉపేందర్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి నాయకుల అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం

మహబూబాబాద్,ఆగస్టు15,(ప్రభాతవార్త)

సీతారామ ప్రాజెక్టు నీటిని ఏజెన్సీ ప్రాంతానికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రికి సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి పార్టీల ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తున్న రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యులు మధు, సారంగపాణిలను గురువారం ఇల్లందు సిఐ సత్యనారాయణ అరెస్ట్ చేసి కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామిక హక్కులను కాపాడుతామని హామి ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీ ఏజెన్సీ ప్రజలకు నీరందించాలని న్యాయమైన సమస్యతో ముఖ్యమంత్రిని కలువడానికి వెళ్తున్న వారిని అడ్డుకోవడం హేయమైన చర్య అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘనను కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. వెంటనే అరెస్ట్ చేసిన నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## జిల్లా ఎస్పి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్,ఆగస్టు15,(ప్రభాతవార్త)



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం జిల్లా ఎస్పి కార్యాలయంలో ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతృభూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేసి బ్రిటిష్ వారితో పోరాడి మనకు సమకూర్చిపెట్టిన స్వాతంత్ర్యానికి నేటితో 77వసంతాలను పూర్తి చేసుకుందని ఈ సందర్భంగా వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగాన్ని కొన్ని శక్తులు విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని వారి నుండి మన దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. అనంతరం అధికారులకు, సిబ్బంది పోలీస్ సేవా పథకాలు అందించారు.

-అవార్డుల్లో ఉత్తమ సేవకు గాను పురస్కారం అందుకున్న వారిలో మహబూబాబాద్ ఏఆర్ ఎస్పి జి.వీరారెడ్డి, కేసముద్రం హెడ్‌కాని స్టేబుల్ ఆర్.సైదయ్యలు ఉన్నారు.

-సేవా పురస్కారంలో అందుకున్న వారిలో డిఎస్‌బి మహబూ బాబాద్ పి. బాలాజీవం ప్రసాద్, మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్, ఏఆర్‌హెచ్‌సి ఎ.వెంకన్నలు ఉన్నారు.



## నలంద కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్ రూరల్,ఆగస్టు15,(ప్రభాతవార్త)



జిల్లాకేంద్రంలోని స్థానిక నలంద డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ కృష్ణప్రసాద్ అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనుల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన ఎందరో మహానుభావులను మనం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డోలి సాధన, గట్ల శ్రీపాల్‌రెడ్డి, శంకర్, కృష్ణారావు, ప్రసాద్, రమేష్, బిక్షం, శేఖర్, ఉప్పలయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కురవి,ఆగస్టు15,(ప్రభాతవార్త)



భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో ఎంపిడివో వీరబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించుకున్నారు. అదేవిధంగా జిల్లాకేంద్రంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో ఎంపిడివో వీరబాబుకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

**-యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో..**

మండలంలోని మోద్గులగూడెం ప్రభుత్వ పాఠశాలలో గత యేడాది పదోవ తరగతి ఫలితాల్లో 9.5గ్రేడ్ సాదించిన నితిన్, 9.2గ్రేడ్ సాదించిన వైష్ణవిలకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి దయ్యాల శ్రీధర్ గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నగదు బహుమతి అందజేశారు.

**-జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో..**

మండలకేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నందున చకినాల భద్రయ్య గుప్తా పాఠశాలకు రూ.5000విరాళం అందజేశారు. అదేవిధంగా 9,10వ తరగతుల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కర్నాటి మోహన్‌రావు, రూ.2వేలు, విశ్వేశ్వర్‌రావు రూ.5వేలు విరాళాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వహీద్, ఈవో విజయలక్ష్మి, కర్నాటి నాగన్న, గంధసిరి శ్రీనివాస్, గంధసిరి జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని బలపాల పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సునిత, వినోద్‌కుమార్, మమత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

నెల్లికుదురు,ఆగష్టు 15, ప్రభాతవార్త

మండలం కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ,ప్రవేట్ సంస్థల్లో అయా శాఖల అధికారులు,ప్రతినిధులు గురువారం జాతీయ జెండాను ఎగురవేశారు.కాగ మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ కోడిచింతల రాజు,మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ బాలరాజు, పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ చిర్ర రమేష్‌బాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి,మోడల్‌స్కూల్‌లో ప్రన్సిపాల్ కె శ్రీనివాస్‌రెడ్డి,కెజిబివి బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ సుమలత,పిఏసిఎస్‌లో చైర్మెన్ కాసం లక్ష్మారెడ్డిలతోపాటు పలుశాఖల్లో అయా శాఖల బాద్యులు జాతీయజెండాను ఎగురవేశారు.



**నర్సింహులపేటలో. :** మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.కాగ తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ నాగరాజు, పోలీస్ స్టేషన్లో ఎస్సై సురేష్ ,పిఏసిఎస్‌లో చైర్మెన్ సంపెట రాముగౌడ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ మాదవి, కెజిబివిలో ప్రిన్సిపాల్ స్వప్న, మోడల్‌స్కూల్‌లో ఆనందబాబు,జిపిలలో ప్రత్యేక అధికారులులతోపాటు పలుశాఖల్లో అయా శాఖల బాద్యులు జాతీయజెండాను ఎగురవేశారు.

**ఇనుగుర్తిలో..:** మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.కాగ తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ ఆకుల రాజు,సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ జయశ్రీ,రైతు వేధికలో ఏఈఓ మురళి,ఫారెస్టు కార్యాలయంలో ఎఫ్‌అర్ఓ రేణుక,గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతోపాటు పలుశాఖల్లో అయా శాఖల అధికారులు,ప్రముఖులు జాతీయ జెండాను ఎగురవేశారు.

**చిన్నగూడరులో...:** మండలకేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలతోపాటు,మండలంలోని గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్‌లో అభివృద్ధి అధికారి రామారావు జెండాను ఆవిష్కరించారు. తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సైలు జెండాలు ఎగురవేశారు.

# తొర్రూరు వార్త

## అంబరానంటిన స్వాతంత్ర్య ధినోత్సవ వేడుకలు

గార్ల, ఆగష్టు15 ప్రభాతవార్త:



మండలంలోని అన్నిగ్రామాలలో, వాడవాడలలో రెపరెలాడిన మువ్వన్నెల జెండాలతో స్వాతంత్ర ధిత్సవ వేడుకలు అంబరానంటాయి. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 78సంవత్సరాల సందర్భంగా గురువారం మండలంలోని 20గ్రామపంచాయితీలలో ప్రత్యేక అధికారులు కార్యదర్శులు సిబ్బంది, గ్రామపెద్దలతో కలిసి త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించి స్వీట్లు పంచిపెట్టి స్వాతంత్ర్య ధినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో రక్షకభట నిలయంలో ఎస్సై ఎన్ జీనత్‌కుమార్ పోలీస్ సిబ్బందితో కలిసి త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. మేజర్‌గ్రామపంచాయితీ కార్యాలయంలో ఎంపిడిఓ మంగమ్మ, సివిల్‌ఆసుపత్రిలో వైద్యులు, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, వ్యవసాయ కార్యాలయంలో ఎఓ కావటి రామారావు, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ మంగమ్మ, అధికారులతో, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రవీందర్, విద్యుత్‌సబ్‌స్టేషన్ కార్యాలయంలో ఏఈ మహేందర్‌బాబు, విద్యావనరులు, ఐకేపి, స్త్రీసంక్షేమ నిలయం, పశువుల అసుపత్రిలో సంబందిత అధికారులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజకుమారి, జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి ప్రధానోపాద్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, ప్రవేటు పాఠశాలలో ఆయా ప్రిన్సిపాల్,లు, ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో సంబందిత అధికారులు, వివిద పార్టి కార్యాలయాల్లో సంబందిత నాయకులు, గిరిజన బాలికల ఆశ్రమపాఠశాలలో ప్రధానోపాద్యాయురాలు కోటేశ్వరీ, కస్తూరిబాగాంధి పాఠశాల, బిసి బాలికల హస్టల్, ఎస్సిబాల, బాలికల హస్టల్‌లలో, బ్యాంకులు, తపాల కార్యాలయంలో, తదితర అన్ని కార్యాలయాలల్లో ఘనంగా త్రివర్ణపతాకాలను ఎగురవేసి వందనం సమర్పించి స్వాతంత్ర్య ధినోత్సవ వేడుకలను సంబరంగా జరుపుకుని స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు అజ్మీర బన్సిలాల్, మాజీఎంపిటిసిలు మాళోత్ వెంకట్‌లాల్, మండల అధికారులు సుధాకర్, నరేందర్, సజన్‌స్వరూప్, రామకృష్ణ, నందిలాల్, కిషన్‌నాయక్, వివిధ పార్టిల నాయకులు, కందునూరి శ్రీనివాస్, వెంకట్రామయ్య, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, మురళి తారకరామారావు, శ్రీనివాస్, హతీరాంనాయక్, ఆయా పంచాయితీ కార్యదర్శులు, గ్రామపెద్దలు, విద్యార్థులు, మేధావులు, తదితరులున్నారు.

## ప్రతిభ కల్గిన విద్యార్థులకు ప్రోత్సాహకం

నెల్లికుదురు, ఆగష్టు 15, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతోపాటు జడ్పిఎస్ఎస్ పాఠశాలలో 2023..24 విద్యాసంవత్సరంలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనపర్చిన జి వెంకటేష్,బి షర్మీల,టి గౌతమ్ జడ్పిఎచ్ఎస్‌కు చెందిన జి అఖిల,విద్య,నందిని, మహేష్‌లకు 1964..69సంవత్సరాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్ధులు నగదును అందచేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్ధులు గుండగాని సోమయ్య,అక్కెర మెహనాచారీ మాట్లాడుతూ... .ప్రతి ఏట తాము విద్యనభ్యసించిన పాఠశాలలో ప్రతిభ కనపర్చిన విద్యార్ధులకు ప్రోత్సహించేందుకు గాను తమవంతు సహాయసహాకారాలు అందిస్తున్నామని తెలిపారు.తమకు చదువు చెప్పిన గురువులను తాము జీవించి ఉన్నంతకాలం మరిచిపోలేమన్నారు. కన్నతల్లితండ్రుల కళలను నెరవేర్చేందుకు విద్యార్ధులు ఉన్నత లక్ష్యాలను అధిగమించాలన్నారు. పట్టుదల నిరంతర కృషితోటే ఉత్తమ లక్ష్యాల సాధన సాధ్యమౌతుందన్నారు. ఎచ్ఎంలు రవి,పూర్వ విద్యార్ధులు డివిప స్వామి,శేషావతారం పాఠశాల ఉపాద్యాయలు తదితరులు పాల్గొన్నారు.

## శంకుస్దాపన చేశారు,రోడ్డు వేయడం మరిచారు

### బురుధరోడ్డుపై నాటువేస్తు నిరసన

నెల్లికుదురు,ఆగష్టు 15, ప్రభాతవార్త



మండలంలోని హనుమన్ తండ నుండి తౌర్యతండ వయా మన తండ ఆవులేగ తండ వరకు బిటి రోడ్డునిర్మాణం కొరకు 2022..23 ఎస్టీఎస్‌డిఎఫ్ నిధుల నుండి చేపడుతున్నట్లు హాడవుడి బిఅర్ఎస్ ప్రభుత్వం శిలా ఫలకాలు ఏర్పాటు చేసి,శంకుస్దాపనలు చేశారని,కానీ నేటి వరకు అరోడ్డును పట్టించుకున్న నాదుడు లేదని, ఉన్నరోడ్డును తవ్వడంతో బురుధరోడ్డుగా మార్చారని అధికారులు స్పందించి తండావాసులకు రోడ్డుసౌకర్యం ఏర్పాటు చేయాలని తండా నాయకులు జాదునాయక్ అన్నారు.గురువారం శంకుస్దాపన చేసి,రోడ్డు వేయడం మరిచారనే రొడ్డును చూపిస్తూ బురుధమయంగా మారిన బురుధరోడ్డుపై తండావాసులు నాటువేస్తు నిరసన తెలిపారు.అప్పటి ప్రభుత్వం అవిధంగా చేసిందని,ఇప్పటి ప్రజాప్రభుత్వమైన పట్టించుకుని తండావాసులకు రొడ్డు సౌకర్యం కల్పించాలని,ఈ రోడ్డు చాల ముఖ్యమైనదని ఈ రోడ్డు నిర్మాణం జరిగితే దాదాపు పాతిక తండాలతోపాటు గ్రామాలకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు.ఇప్పటికైన అధికారులు పట్టించుకుని నిర్మాణం చేపట్టాలని లేనియెడల గిరిజనులతో ఇదే రొడ్డుపై ధర్నా కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. రత్తిరాం తండా వాసులుల గుగులోతు రాము, దస్రు, శంకర్, బిక్షం, సుగిని, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యగారిపల్లిలో విషజ్వరాల జోరు

### అలంకారప్రాయంగా హెల్తు సెంటర్

ఇనుగుర్తి, ఆగష్టు 15, ప్రభాతవార్త



మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో పేరుకుమాత్రం హెల్తు సెంటర్ ఉన్నప్పటి, అగ్రామంలోని ప్రజలు టైపాయిడ్, చికెన్‌గున్యా వంటి విషజ్వరాలతో బొద్రాయి బజారులో ఇంటింటికి మంచానపడ్డ రోగులు కన్పిస్తున్నట్లుగా ఆగ్రామ పరిస్దితి నెలకొగా,గ్రామప్రజలు అంధోళన చెందుతున్నారు.గ్రామానికి కూతవేటు దూరంలో పిఎచ్‌సీ ఉన్నా అధికారులు సిబ్బంది మాత్రం ఇది మా పనికాదన్నట్లు వ్యవహరిస్తున్న తీరుపట్ల గ్రామప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఉన్నతాధికారులు పట్టించుని తక్షణమే ప్రత్యేక వైద్య భిశిరం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## ఘనంగా తీజ్ వేడుకలు

నర్సింహులపేట,ఆగష్టు 15, ప్రభాతవార్త

మండలంలోని వంతడుల గ్రామంలో తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.వేడుకలను పురష్కరించుకుని గురువారం ఉదయం నుండి తండావాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి,వర్షాలు కురువాలని,పంటలు పండాలని మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న తహాశీల్దార్

నర్సింహులపేట,ఆగష్టు 15, ప్రభాతవార్త



78వ స్వాతంత్ర్య దినోత్సవంను పురష్కరించుకుని స్ధానిక తహాశీల్దార్ నాగరాజు రాష్ట్ర ప్రభుత్వం విఫ్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు.ఉత్తమ అవార్డు రావడం పట్ల కార్యాలయ సిబ్బందితోపాటు మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## ఉత్తమ తహశీల్దారుగా సైదులు

మరిపెడ,ఆగష్టు15,ప్రభాతవార్త




78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మహబూబా బాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌ల చేతుల మీదుగా మరిపెడ తహశీల్దారుగా విధులు నిర్వర్తిస్తున్న దొడ్డారపు సైదులు ఉత్తమ అవార్డు అందుకున్నాడు.

## ఇంటింటా ఇన్నోవేటర్ అవార్డుకి కంబాలపల్లి విద్యార్థిని ఎంపిక

మహబూబాబాద్ రూరల్,ఆగష్టు15,ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఇంటింటా ఇన్నేవేటర్ అవార్డుకు కంబాలపల్లి పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఎ.ఇందుకు అవార్డు దక్కింది. ఈ ఇన్నోవేషన్‌కు గైడ్ టీచర్‌గా ఓ.ఝాన్సీ వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రమేష్, ఉపాధ్యాయ బృందం విష్ణువర్ధన్, ఉప్పలయ్య, సోహన్‌బి, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాసరావు, తిరుపతి, శోభారాణి, సతీష్, సోమేశ్వర్, మల్లారెడ్డి, కృష్ణమూర్తి, వీరభద్రం, యుగందర్, వెంకటేశ్వర్లు అభినందించారు.



# అటవీ భూమిని ధ్వంసం చేసిన కేసులో ఇద్దరి అరెస్ట్

**భూపాలపల్లి, ఆగస్టు15, ప్రభాతవార్త**





అటవీశాఖకు చెందిన భూమిని అక్రమంగా నరికి చదును చేస్తున్న క్రమంలో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అటవీ శాఖ అధికారి జే వసంత తెలిపారు. గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. భూపాలపల్లి జిల్లా పరిధిలోని రాంపూర్ నార్త్ 4 బీట్ పరిధిలో రక్షిత అటవీ ప్రాంతంలో పవర్ మిషన్‌తో చెట్లను నరికివేస్తున్నట్లు సమాచారం రావటంతో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బస్వ నరేష్ ఆద్వర్యంలో తనిఖీ చేయగా ఆ ప్రాంతంలో భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామానికి చెందిన సింగరవేణి నరేందర్‌ను అదుపులోకి తీసుకొని విచారణ చేశామన్నారు. భూపాలపల్లి పట్టణంకు చెందిన కేటికే 5వ గనిలో పనిచేస్తున్న తుమ్మేటి రఘోత్తంరెడ్డి ఒక్కో చెట్టుకు రూపాయలు 500 చొప్పున నరికి 20 ఎకరాలను చదును చేసి ఇచ్చేట్లు ఒప్పందం చేసుకొని సింగరవేణి నరేందర్‌కు రూ. 40 వేలను ముట్టచెప్పినట్లు వెల్లడించారు. తదుపరి రఘోత్తంరెడ్డిని విచారణ చేయగా నాగారం గ్రామంలోని మద్యవర్తుల ద్వారా అటవీ భూమిని కొనుగోలు చేసినట్లు ఒప్పుకోవటం జరిగిందన్నారు. ఇందుకు గాను ఇద్దరిపై జీవ వైవిద్య చట్టం, అటవీ సంరక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. అటవీశాఖకు చెందిన భూమిని అక్రమంగా చెట్లను నరికినా, పోడు భూమి అని చదును చేసినా , కొన్నా, అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎఫ్ఓ వసంత తెలిపారు. కొంత మంది దళారుల మాటలు నమ్మి అటవీశాఖకు చెందిన భూములను కొని మోసపోరాదని, అటువంటి సమాచారం ఉంటే తమ శాఖకు తెలియపరచాలని కోరారు. ఇదిలా ఉండగా సింగరేణి ఉద్యోగం చేస్తున్న రఘోత్తంరెడ్డి విషయంలో ఆ శాఖ అధికారులకు శాఖ పరమైన చర్యల కోసం పిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.

## మేదరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**భూపాలపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేదరి(మహేంద్ర) సంఘం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. జిల్లా అధ్యక్షులు గైని రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరింపజేశారు. మేదరి కుల బంధువులకు మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం పలు కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. సంఘ అభివృద్ధి కోసం పలు తీర్మాణాలను చేసుకున్నారు. కార్యక్రమంలో మేదరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది ఫృధ్వీ, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పిల్లి రాజలింగు, జిల్లా ఉపాధ్యక్షులు రేపాల మోహన్, జిల్లా గౌరవ అధ్యక్షులు పాడి రాజయ్య, జిల్లా ముఖ్య సలహదారులు కూచనపల్లి రాజయ్య, లీగల్ అడ్వయిజర్ రేపాల సంతోష్ కుమార్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు బూర పద్మ, ప్రధాన కార్యదర్శి రేపాల వెంకటమ్మ, ఉపాధ్యక్షురాలు పాడి సరోజన, ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల రాజు, భూపాలపల్లి, గణపురం మండలాల అధ్యక్షులు గైని చంద్రశేఖర్, చంద ప్రసాద్, భూపాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి, ప్రచార కార్యదర్శి మస్న సంపత్, శేర్ల రమేష్, కాటారం మండల ప్రధాన కార్యదర్శి, కోశాధికారి మధిర రమేష్, రేపాల రాజేశ్వర్, రేపాల శంకర్, రేపాల రాజయ్య, మధిర వెంకటేశ్వర్లు, వలిపిరెడ్డి చంద్రశేఖర్, కొంటు రాజలింగు, దీకొండ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న ఎస్సై

**కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త**



విధి నిర్వహణలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన కాటారం ఎస్సై మ్యాక అభినవ్, కాటారం నాయబ్ తహశీల్దార్ మార్క రామ్మోహన్ గౌడ్, మేడిపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల వార్డెన్ రవీందర్‌లు గురువారం జిల్లా కేంద్రంలో అవార్డులను అందుకున్నారు. కాగా గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పోదెం వీరయ్య, జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. ఈసందర్భంగా అధికారులు, సిబ్బంది, మండల ప్రజలు అవార్డు అందుకున్న అధికారులను ప్రశంసించారు.

## ఉప్పరపల్లి విద్యార్థికి ఉపాధ్యాయుడికి కలెక్టర్ అభినందన

**చెన్నారావుపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త**



మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థితో పాటు ఉపాధ్యాయుడిని జిల్లా కలెక్టర్ డీఈవో అభినందించారు. ఆగస్టు ఐదు నుంచి 9 వరకు ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛధనం- పచ్చధనం కార్యక్రమంలో భాగంగా ఇటీవలే మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో మండలంలోని ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని సిహెచ్ ద్రాక్షాయని పాల్గొని జిల్లా మొదటి స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. కాగా 78వ స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా వరంగల్ కుష్ మహాల్‌లో జరిగిన జిల్లా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలలో విద్యార్థి ద్రాక్షాయనిని గైడ్ టీచర్ జీవశాస్త్ర ఉపాధ్యాయుడు గజవెల్లి సుందర్‌ను జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి, డీఈవో డి.వాసంతి ప్రశంసా పత్రాలతో సన్మానించ అభినందించారు.

## కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరించిన కలెక్టర్

**జనగామ కలెక్టరేట్, ఆగస్టు 15 ప్రభాతవార్త :**



జనగామ జిల్లాకేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా గురువారం స్వాతంత్ర దినోత్సవం సంద ర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి పోలీసు గౌరవ వంద నాన్ని స్వీకరిం చారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖలజిల్లా అధికారులు, ఇతరసంబంధిత అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**రఘునాథపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త :**



మండలంలోని ఇబ్రహీంపురం లో దొరగొల్ల మల్లేశ్, కుర్చపల్లిలో తాడూరి మాధవరెడ్డి ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీలు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, మారజోడు రాంబాబు, బొల్లం అజయ్, మాజీ సర్పంచ్ నామాల బుచ్చయ్య, మహేందర్, కోళ్లరవిగౌడ్ నాయకులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గురజాల రైస్‌మిల్లులో తనిఖీలు

**చెన్నారావుపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



మండలంలోని గురజాల గ్రామంలో గల రైస్‌మిల్లులో సంబంధిత అధికారులు గురువారం తనిఖీలు చేపట్టారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అధికారి ఆదేశాల మేరకు జిల్లా అధికారులు గ్రామానికి చేరుకున్నారు. గోలి రవీందర్ మిల్లులో సోదాలు నిర్వహించారు. అక్రమంగా నిలువ చేసిన మూడు క్వింటాళ్ల పిడిఎఫ్ నూకలు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులకు వాటిని అప్పగించారు. ఈ దాడులలో ఇన్స్పెక్టర్ అనిల్‌కుమార్, కానిస్టేబుల్ రాకేష్, ఆర్ఐ యూసఫ్‌అలీలు ఉన్నారు.

## నాటుసారా రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**చెన్నారావుపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త**



అక్రమంగా నాటుసారా రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ నేష్‌రెడ్డి తెలిపారు. అందిన సమాచారం మేరకు చెన్నారావుపేట మండల కేంద్రంలో ఎక్సైజ్ అధికారులు వామన తనిఖీలు నిర్వహించగా ఈర్యతండాకు చెందిన ధరంసోతు రాకేష్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై నాటు సారాను తరళిస్తూ పట్టుపడడం జరిగిందన్నారు. రాకేష్‌పై కేసు నమోదు చేసి అతని ద్విచక్ర వాహనాన్ని ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ఐలు రాజన్న, శార్వాణి, సిబ్బంది, లింగేశ్వర్, రామ్మూర్తి, సురేందర్, వాజిద్, నాగరాజు, పాల్గొన్నారు.


## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పట్టివేత

**దేవరుప్పుల, ఆగస్టు 15 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలకేంద్రంలోని కాశవాడ వాగునుంచి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను ఎస్ఐ సృజన్‌కుమార్ తనకు అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ట్రాక్టర్ డ్రైవర్ షేక్ హైదర్, ట్రాక్టర్ యజమానులపై కేసునమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం, కానిస్టేబుళ్లు యాకూబ్, అశోక్, మసూద్ పాల్గొన్నారు.

## యువ మోర్చా జిల్లా సెక్రటరీగా ఎర్ర రాజు

**చెన్నారావుపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త**



మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన ఎర్ర రాజు భారతీయ జనతా యువ మోర్చా వరంగల్ జిల్లా కార్యవర్గంలో సెక్రటరీగా నియామకవ య్యారు. దీనికి సంబంధించి బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆదేశానుసారం బిజెపి యువ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు భరత్‌వీర్ నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎర్ర రాజు మాట్లాడుతూ అందరి సహకారంతో భారతీయ జనతా పార్టీ ఎదుగాల కోసం కృషి చేసానని, పార్టీలోని వివిధ యువ నాయకులను అభ్యున్నతి కోసం కృషి చేస్తానన్నారు. ఈ అవకాశాన్ని ఇచ్చిన భారత్ విత్‌కి యువ నాయకుడికి తీర్చిదిద్దిన రాణా ప్రతాప్‌రెడ్డికి నాతో కలిసి పనిచేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ముఖ్యంగా యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాటారంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త**

కాటారం మండలంలో గురువారం 7వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తహశీ ల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ అడ్డూరి బాబు, పోలీస్‌స్టేషన్‌లో సిఐ,ఎస్సై నాగార్జున రావు, అభినవ్, సింగిల్‌విండో కార్యాలయంలో ఛైర్మన్ తోటపెల్లి ప్రశాంత్ రెడ్డి, పిహెచ్‌సీలో డాక్టర్ మంతెన మౌనిక, ఆయా గ్రామ పంచాయతీలలో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ కార్యాలయాలల్లో సంబంధిత అధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, కార్మికులు, కర్షకులు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల కరస్పాండెంట్‌లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందరూ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# త్యాగధనుల పోరాట ఫలితమే నేటి స్వాతంత్ర్యం : మంత్రి కొండా సురేఖ

## హనుమకొండలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

హన్మకొండ జిల్లాబ్యూరో, సుబేదారి, బాలసముద్రం- ప్రభాతవార్త:

హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో





స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియాజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు రాజేందర్‌రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌జా, నగర పాలక సంస్థ కమీషనర్ అశ్వినితానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన జిల్లాల అధికారులు సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోదులు, ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**-సమీకృత కార్యాలయంలో.....**

సమీతకృత జిల్లా కార్యాలయాల



సముదాయంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, జాతీయ పతాకావిష్కరణ గావించారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు జాతీయ గీతాలాపనతో జిల్లా కలెక్టర్‌కు స్వాగతం పలికి తోడ్కొని వాచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ అధికారు లకు సిబ్బంది, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ



శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి గణేష్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి విద్యాలత, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**-ఆర్టీసిలో....**

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వరంగల్ రీజియన్ మేనేజర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ డి.విజయభాను జెండా ఆవిష్కరించి ఆర్టీసి సిబ్బందికి స్వాతంత్ర్య శుభాకాంక్షలు తెలియజేశారు. విధి నిర్వాహణలో ఉత్తమ సేవలు అందించిన పలువురికి ప్రశంస పత్రాలు అందించారు. ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో వరంగల్ టూ డిపో ట్రాఫిక్ మేనేజర్ ఎన్.జోష్ణ, ఇంజనీర్ మెకానికల్ అసిస్టెంట్ ఈ.అమల, డ్రైవర్ బి.వెంకన్న, డ్రైవర్ ఏ.రమేష్, డ్రైవర్ వి.శ్రీనివాస్, కండక్టర్లు శ్రీనివాస్, జి.సరళాదేవి, మెకానిక్ జి.దేవేందర్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో.....**

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి జెండా ఆవిష్కరించి జెండావందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రా ంరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదిత రులు పాల్గొన్నారు.

**-బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో....**

బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ చీఫ్‌విప్ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావిలు వారి ప్రాణాలను త్యాగం చేశారని ఉద్యమించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**-ప్రెస్‌క్లబ్‌లో....**

ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షులు వేముల నాగరాజు జాతీయ జెండాను ఎగురవేసి గీతాలాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పీవీ మదన్‌మోహన్, గడ్డం కేశవమూర్తి, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాంకుమార్, బొడిగె శ్రీను, దుర్గాప్రసాద్, అల్లం రాజేష్‌వర్మ, యంసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం అని, వారి త్యాగాలతో ఏర్పడ్డ దేశంలో నేడు ప్రజలు ప్రశాంత జీవనం గడుపుతున్నారని, స్వయం పాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినత్సవాన్ని పురస్కరించుకొని సాయుధ పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే గారు మట్లాడుతూ...జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి, స్వాతంత్ర్య దినోత్సవ



శుభాకాంక్షలు తెలయజేశారు. మాతృభూమి కోసం ఎందరో మహనీయులు తమ జీవితాలను త్యాగం చేశారని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం, వంటి జాతీయ పండుగలు మనం సమాజానికి ఏవిధంగా సేవచేయాలని మన విధులను గుర్తు చేస్తాయని "అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నిజాయితిగా పూర్తి బాధ్యతతో పని చెయ్యాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే సామాన్యులకు న్యాయం చేయాలన్నారు. జిల్లాను డ్రగ్ ఫ్రీ మార్చేందుకు పనిచేయాలని, అభివృద్ధి జరగాలంటే భద్రత ముఖ్యమని, శాంతి భద్రత ముఖ్యమని, శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసులు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్‌రావు,డిపిఓ ఏఓ వసిం ఫర్హాన, సూపరింటెండెంట్ సతీష్, ఇన్స్పెక్టర్లు వసంత్ కుమార్, నరేష్ కుమార్, రత్నం, రామచంద్రరావు, మల్లేష్, పోలీసు అధికారులు, సిబ్బంది డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ కేయూ వీసీ వెంకటరత్నంకు విజిలెన్స్ నోటీసులు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 15 ప్రభాతవార్త :

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ వరంగల్ అధికారులు కేయూ మాజీ వీసీ ప్రొ.వెంకటరత్నంకు నోటీసులు పంపించారు. ఈనెల 16ఉదయం 11గంటలకు రాతపూర్వకంగా స్టేట్ మెంట్ రికార్డు చేయడానికి విజిలెన్స్ కార్యాలయానికి హాజరు కావాలని నోటీసులోపేర్కొన్నారు. 2013లో ప్రొ.వెంకటరత్నం కేయూకు వీసీగా ఉన్నప్పుడు ప్రభుత్వ అనుమతి లేకుండానే కేయూలో కనీస కాలపరిమితి కలిగిన ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంపై రాష్ట్ర ప్రభుత్వ హైదరాబాద్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు అందిన ఫిర్యాదుకు గాను వరంగల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను విచారణ చేయాలని ఉత్తర్వులు జారీచేసింది. విచారణలో భాగంగా వరంగల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మాజీ వీసీ ప్రొ.వెంకటరత్నంకు నోటీసులు జారీచేశారు. కనీస కాలపరిమితి కలిగిన ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంపై దానికి సంబంధించిన డాక్యుమెంట్‌లతో రావాలని కూడా నోటీసులో పేర్కొన్నారు.

# జిల్లాకోర్టులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జనగామ టౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త :



78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాన్యాయ సేవా అధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ గురువారం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని, ఫండమెంటల్ రైట్స్ ఎంత ముఖ్యమో అలాగే డ్యూటీస్ కూడా తెలుసుకోవాలన్నారు. జాతీయ జెండాను గౌరవించడం జాతీయ గీతాన్ని ఆలపించడం, ఫ్రీడమ్ ఫైటర్లను గౌరవించాలని తెలియచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సూనకల్ పిల్లలకు చిన్నపిల్లలకు పెన్సిల్స్, పెన్నులను అందచేశారు. అనంతరం జిల్లాకోర్టు ప్రాంగణంలో జరిగిన క్రీడోత్సవాలలో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందిన వారికి ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ, సీనియర్‌సివిల్ జడ్జి సి.విక్రమ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుచరిత, అదనపు జూనియర్ సివిల్‌జడ్జి కె.సందీప చేతుల మీదుగా బహుమతులనుఅ ందచేశారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలగందుల చంద్ర ఋషి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ.భిక్షపతి, ఎల్ఎడీసీఎస్ చీఫ్ మంచాల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్,ఆగస్టు15,(ప్రభాతవార్త



78వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కోర్టులో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖరప్రసాద్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం జిల్లా ప్రజలకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సీనియర్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పద్మాకర్‌రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన మేయర్

పోచమ్మ మైదాన్, కార్పోరేషన్, ప్రభాతవార్త :



బల్దియాలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి జాతీయ జెండాను ఎగురవేసి, వందనం సమర్పించారు. ముందుగా దేశ స్వాతత్రంత్య కోసం తమ ప్రాణాలను అర్పించిన జాతి నాయకుల చిత్రపటాలకు మేయర్ కమిషనర్ కార్పోటర్లు పూలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో దేశానికి స్వాతత్ర్యం సిద్దించడం కోసం అమరులైన అమర వీరుల త్యాగాలను మేయర్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా మేయర్ జీడబ్ల్యూఎంసీ ద్వారా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు మేయర్,కమిషనర్‌లు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డా॥ అశ్విని తానాజీ వాకడే డిప్యూటీ మేయర్ రిజ్వానా శమీమ్ మసూద్ కార్పొరేటర్లు జన్ను శోభారాణి అనిల్ కుమార్, అరుణ విక్టర్, పల్లం పద్మ ముష్కమల్ల అరుణ, నల్ల స్వరూపరాణి, గుండుచందన పూర్ణచందర్, మరుపల్ల రవి, సురేష్ జోషి, బస్వరాజు కుమారస్వామి, రమాతేజస్వి, వేముల శ్రీనివాస్‌తో పాటు అదనపు కమిషనర్ బల్దియాలోని అన్ని విభాగాల అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మరిపెడ,ఆగస్టు15,(ప్రభాతవార్త



78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, తహాశీల్దారు కార్యాలయంలో తహాశీల్దారు సైదులు, వ్యవసాయ అధికారి కార్యాలయంలో బోడ వీరాసింగ్, మున్సిపాలిటిలో చైర్‌పర్సన్ సిందూరకుమారి, ఐసిడిఎస్ కార్యాలయంలో ఎం.ఎల్లమ్మ, పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్‌కుమార్‌గౌడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రవి, వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డిలు వారివారి కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. దీనిని తిలకించేందుకు రాజకీయ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారం

గార్ల, ఆగస్టు15 (ప్రభాతవార్త:



10వ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి 2023–2024 విద్యాసంవత్సరం వార్షిక పరీక్షలలో ప్రతిభ కనబరిచి ప్రభుత్వ, ప్రవేటు, పాఠశాలలో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం, దాతలు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఆయా పాఠశాలలో ప్రోత్సాహకంగా నగదు బహుమతిగా అందించి అభినందించారు.

**నిర్మలా హైస్కూల్‌లో:** 78వ దేశస్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని నిర్మలా హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సమాజసేవయే లక్ష్యంగా, అనాద ఆశ్రమాన్ని స్థాపించి అన్నివర్గాల వారిని అక్కున చేర్చుకొని కొత్తజీవిత గమనాన్ని ఇస్తు ఎందరో వేలమంది హృదయాల్లో నిలిచిపోతు, రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు కలిగిన గార్ల గండిగ్రామానికి చెందిన మన అన్నం శ్రీనివాస్ అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వార్షిక పరీక్షల్లో 9.8జీపిఏ పొంది మండల టాపర్‌గా నిలిచిన కాలా తమన్నాజైన్‌కు పాఠశాల యామాన్యం ప్రకటించిన 8000రూ.ల నగదు బహుమతిని అన్నం శ్రీనివాస్ తన చేతులమీదుగా అందించి అభినందించారు. ప్రిన్సిపాల్ సిస్టర్ జిన్సి, కరస్పాండెంట్ సిస్టర్ మెర్సి, సిస్టర్ జెర్లిన్, ఉపాధ్యాయబృందం ఉన్నారు.

**జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో:** పాఠశాల పూర్వవిద్యార్థి గార్లకు చెందిన పంజాల భాస్కర్(ఫారెస్ట్ రేంజర్) విద్యార్థుల ఉన్నతిని కాంక్షిస్తు అమ్మమ్మ పుట్ట రాములమ్మ, అమ్మ పంజాల కొమరమ్మ,ల జ్ఞాపకార్థం ప్రతి యేటా అందిస్తున్న నగదు పురస్కారంలో భాగంగా 6.8జీపిఏతో పాఠశాల టాపర్‌గా నిలిచిన షేక్ అనాస్, సిలివేరు సంజయ్,లకు ఒక్కొక్కరికి 1116రూ.లు పాఠశాల ఇన్‌చార్జి సీలంశెట్టి వెంకటేశ్వర్లు, ఎఎంసి చైర్మన్ ఠాకూర్ రామకళ, చేతుల మీదుగా అందజేసి అభినందించారు. దాత పంజాల భాస్కర్‌కు పాఠశాల బృందం కృతజ్ఞతలు తెలిపారు.

**గోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో:** గ్రామానికి చెందిన దాత చిరువ్యాపారి చిలకశ్రీనివాసరావు గత రెండేళ్ళుగా నగదు బహుమతులను అందిస్తున్న భాగంలో పాఠశాల టాపర్‌గా నిలిచిన యాదల క్రియకు 2000రూ.లు, భూక్యప్రవంతికి 1000రూ.లు, తేజావత్ రాజేశ్వరికి 500రూ.లు, ఉత్తీర్ణులైన 14మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 200రూ.లు చొప్పున మాజి ఎంపిటిసి ధనియాకుల రాజకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రధానోపాధ్యాయులు మోకాళ్ళ రామచంద్రు, ఉపాధ్యాయులతో కలిసి అందించారు. ఉపాధ్యాయులు శివ, మధు, వీరభద్రం, రాజశేఖర్, కిషన్, మాన్‌సింగ్, బుచ్చానాయక్, పెద్దలు, పూర్వవిద్యార్థులు నవీన్, సింహాద్రి, దుర్గారావు, శంకర్, జశ్వంత్, సాయిరాం,లు ఉన్నారు.

**సీతంపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో:** సంపసాల నాగేశ్వరావు జ్ఞాపకార్థం తన మనవరాలు దాత సంపసాల వేదశ్రీ పాఠశాలలో 8.7జీపిఏ సాధించిన బత్తుల చిన్నారికి 1000రూ.లు నగదు బహుమతి అందించి, శాలువాతో సన్మానించి మెమెంటో అందించి అభినందించారు. ఎంఎన్ఓ వీరభద్రం, పిఎస్ హెచ్ఎం బోజ్యానాయక్, ఉపాధ్యాయులు వాంకుడోత్ లోకేష్, రవీంద్రప్రసాద్, రామనాథం, రేణుక, భావ్‌సింగ్, రమేష్, యూత్‌నాయకులు మాళోత్ భాస్కర్, పంచాయితీ కార్యదర్శి అభిలాష్, ఉన్నారు.

## కాంగ్రెస్‌పార్టి ఆధ్వర్యంలో ఘనంగా పంద్రాగష్టు వేడుకలు

గార్ల, ఆగష్టు15 (ప్రభాతవార్త:



78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టి కార్యాలయం, స్థానిక నెహ్రూసెంటర్‌లో పార్టి మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, పార్టివర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్ ఆయా నాయకులతో కలిసి వేర్వేరు కార్యక్రమాల్లో జాతీయ జెండాలను ఎగురవేసి స్వీట్లు పంచిపెట్టారు. ఆనాడు స్వాతంత్ర్య సమరయోధులు త్యాగాల ఫలితమే ఈనాడు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నామని కొనియాడారు. ఈకార్యక్రమంలో సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ మండా రాముగౌడ్, భూక్యా నాగేశ్వరావు, రూపాబాయి, యాకూబ్‌పాషా, బాపనపల్లి సుందర్, కోలకుమార్‌గౌడ్, కామునిరెడ్డి, పిల్లలమర్రి వీరస్వామి, బాబు, హరి, కడియం వెంకన్న, ఉపేందర్‌రెడ్డి, రవీందర్, వెంకటేశ్వర్లు, మాజీఎంపిపి మాళోత్ వెంకటలాల్, సీనియర్‌నాయకులు రావూరి వెంకట్రామయ్య, జిల్లానాయకులు గుండా వెంకటరెడ్డి, శంషాద్‌బేగం, హతిరాంనాయక్, పృధ్విరాజ్, గోసునాగేష్, దీకొండరాము, తదితరులున్నారు.

**బిజెపి పార్టి కార్యాలయంలో:** బిజెపి రాష్ట్రమైనార్టి మోర్చా కార్యదర్శి రావూక విమల్‌కుమార్‌జైన్ జాతీయజెండాను ఆవిష్కరించారు. గుండెబోయిన నాగమణి, గుగులోత్ దేవా, తదితర నాయకులు ఉన్నారు.

## అక్రమ అరెస్టలను ఖండించాలి

గార్ల, ఆగష్టు15 (ప్రభాతవార్త:

సీతారామ ప్రాజెక్టు ద్వారా ఏజన్సి ప్రాంతాలకు సాగునీరందించాలని నిరసన తెలిపిన సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి రాష్ట్రకార్యదర్శి వర్గసభ్యులు ఆవునూరి మధు, జిల్లా నాయకుల అక్రమ అరెస్టలను తీవ్రంగా ఖండించాలని న్యూడెమక్రసి మండల కార్యదర్శి జి.సక్రు, జడ సత్యనారాయణ,లు డిమాండ్ చేశారు. ఖమ్మం పర్యటనలో భాగంగా వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఇల్లందు పట్టణంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు మొదటి ప్రాధాన్యత కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలోని ఏజన్సి ప్రాంతాలకు ఇవ్వకుండా న్యాయసూత్రాలను, రాజ్యాంగచట్టాలకు విరుద్ధంగా నీటిని తరలిస్తు చేస్తున్న జలదోపిడిని ప్రజాస్వమ్యవాదులు, మేధావులు, రాజకీయశక్తులు, ఆదివాసీ గిరిజన సంఘాలు ప్రశ్నించాలని నిరసన తెలిపి ముఖ్యమంత్రిని కలవడానికి వెళ్తున్న ఎన్‌డి నాయకులను అరెస్ట్ చేయడం సమంజసం కాదన్నారు. అరెస్టలు చేసిన జిల్లా నాయకులు తుపాకుల నాగేశ్వరావు, సక్రు, నందగిరి వెంకటేశ్వర్లు, సారంగపాణి,లను వెంటనే వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. వీరభద్రం, ఇర్రిరవి, మాన్య, శంకర్, గణేష్, లక్ష్మీ, మల్లయ్య, జడ శ్రీనివాస్, కొండల్‌రావు,

## పర్వతగిరి పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్ రూరల్,ఆగస్టు15,(ప్రభాతవార్త

78వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని పర్వతగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. విద్యార్థిని విద్యార్థులు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నట్టే రవి, వాణిదేవి, రవికుమార్, పిఈటి ఆవార శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవా పత్రాలు అందించిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 15, (ప్రభాతవార్త



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని హెడ్ కోటర్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హాజరై జిల్లాలోని ఉత్తమ సేవలందించినందుకు భూపాలపల్లి పోలీస్ స్టేషన్ నుండి ఎస్సైలు సుధాకర్, సంధ్యారాణి, కానిస్టేబుల్ రాంబాబు, శ్రీనివాస్, హోంగార్డు వెంకటేష్ లకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు.

## ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకున్న సీఐ,ఎంపీఓ

చిట్యాల, ఆగస్టు 15, (ప్రభాతవార్త



78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండలానికి చెందిన సిఐ మల్లేష్, ఎంపిఓ రామకృష్ణలు ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకున్నారు. శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా సీఐ మల్లేష్ తమదైన శైలిలో చిట్యాల సర్కిల్ పరిధిలో ఉత్తమ సేవలు కనబరిచి ఉత్తమ అవార్డుకి ఎంపికయ్యారు. 25 గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యం, గ్రామపంచాయతీ బిల్లుల చెల్లింపులలో ఉత్తమ సేవ కనబరిచి ఎంపీఓ రామకృష్ణ ఉత్తమ సేవా పురస్కార అవార్డులకు ఎంపికయ్యారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా ఉత్తమ అవార్డుతో పాటు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వారి సేవలను మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రశంసలతో ముంచెత్తారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

చిట్యాల, ఆగస్టు 15, (ప్రభాతవార్త



మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల ప్రజలు, అధికారులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, ఇందిరా క్రాంతి పథకంలో ఏపీఎం మంజుల, బిఆర్ఎస్ కార్యాలయంలో టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్, బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజేందర్, ఎస్సీ బాలుర హాస్టల్లో వేణు సింగ్, బిసి బాలుర హాస్టల్లో వార్డెన్ సతీష్, సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ప్రిన్సిపల్ బిక్షపతి, పోలీస్ స్టేషన్‌లో సీఐ మల్లేష్, మండల పరిషత్ కార్యాలయంలో డిఆర్‌డిఓ ఏపిడి వసుమతి, సివిల్ ఆసుపత్రిలో వైద్యుడు శ్రీకాంత్, హైస్కూల్లో ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీరాం రఘుపతి, తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ హైమ, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కాటారం, ఆగస్టు 15, (ప్రభాతవార్త

కాటారం మండల కేంద్రములో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. నాయకులు జక్కు రాకేష్‌తో కలిసి మండల ఇంచార్జి జోడు శ్రీనివాస్ గారు మాట్లాడుతూ..మండల ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ దేశం కోసం పోరాడిన సమరయోధుల పోరాట బలం, మహనీయుల త్యాగఫలాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల లక్ష్మారెడ్డి, పంతకాని సడవలి, పూర వెంకటేశ్వర రావు, తైనేని సతీష్, ఉరగొండ లింగయ్య, రామిళ్ల మల్లయ్య, కొండగొర్ల వెంకటస్వామి, ఉప్పు సంతోష్, వంగల రాజేంద్ర చారీ, గాలి సడవలి, బొద్దు సుధాకర్, శ్రీలక్ష్మీ చౌదరి, మమత, నాగమణి, చీమల వంశీ, వడ్ల రవి, దుర్గారావు, జాడి శ్రీశైలం, కాటారపు రాజమొగిలి, రమేష్, చాకినాల ప్రశాంత్, మున్న, చెన్నకేశవ్, మానెం రాజబాపు, అట్టెం పోచయ్య, యండి సిరాజొద్దీన్, బొద్దు మధుకర్, చిన్న చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*మొగుళ్ళపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త*



మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునీత, ఎంపీడీఓ కార్యాలయంలో స్పెషలన ఆఫీసర్ సునీత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా. నాగరాణి, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ ప్రకాష్, పిఏసిఎస్‌లో చైర్మన్ సంపెల్లి నరసింగారావు, వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు బండారి మంజుల, గ్రామ పంచాయి కార్యాలయాల్లో స్పెషల్ ఆఫీసర్స్, బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చెవ్వా శేషగిరి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బలుగురు తిరుపతి రావు, మాజీ జడ్పీటీసి జోరుక సదయ్య, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డి, యువజన సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు

*రేగొండ, ఆగస్టు 15, ప్రభాతవార్త*



స్వతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగతి పురస్కారాలను అందజేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 78వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమారి అధ్యక్షతన స్వతంత్ర్య దినోత్సవ వేడుకల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా యోగా గురువు సూర రాఘవులు, ప్రత్యేక ఆహ్వానితులు రిటైర్డ్ ఇంగ్లీష్ టీచర్ కట్టంగూరు మనోహర్ రెడ్డి హాజరై ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ఎడ్ల సాగరిక ప్రథమ స్థానంలో నిలువగా, ఎడ్ల సాహిత్య ద్వితీయ స్థానంలో నిలిచింది. వీరికి నగదు తో పాఉ షీల్డు బహుకరించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిధులుగా హాజరైన సుర రాఘవులు మాట్లాడుతూ విద్యార్థులను చదువులో ప్రోత్సహించేందుకే ప్రతి సంవత్సరం ఈ బహుమతులను ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వైనాల దేవేందర్, సంధ్యారాణి, శ్యాంసుందర్ రెడ్డి, రాధాకృష్ణ, సాంబశివుడు, సాంబయ్య, రంజాన్, సునీత, శారత, వినీత, గీత, జ్యోతి, కోటేశ్వర్ ,అనసూయ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## టిసిపిడిఎ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*భూపాలపల్లి రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త*



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ కన్స్యూమర్ ప్రోడక్ట్ డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ భూపాలపల్లి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా అధ్యక్షుడు కేతినేని రమేష్ హాజరై జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిసిపిడిఎ ప్రధాన కార్యదర్శి కటకం రాజయ్య, కోశాదికారి మామిడిశెట్టి రంజిత్ కుమార్, డిస్ట్రిబ్యూటర్లు నూక సత్యసాగర్, సుధాకర్, రామకృష్ణ, గణేష్, వెంకటస్వామి, విశ్వం పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*గణపురం, ఆగస్టు 15, ప్రభాతవార్త*



గణపురం మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్, పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ రేఖ అశోక్, జిల్లా వ్యవసాయ శాఖ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, ఆదర్శ మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ సుమన్, ఫ్రోబెల్ పాఠశాల ప్రిన్సిపల్ ఉడత సాంబయ్య, శ్రీ నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తిక్క సంపత్, రాజేందర్, కేటీపిపి చీఫ్ ఇంజనీర్ సిద్దయ్య, కాకతీయ హమాలి సంఘం సభ్యులు కోలేపాక సారయ్య, కోయిల కార్తీక్, తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం 1105,తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్-58/2005, మండలంఓని వాణిక్య, వ్యాపార, యువకులు, కార్మిక సంఘాలు స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

## పొలంబాటలో విద్యుత్ అధికారులు

*తరిగొప్పుల. ఆగస్టు 15 ప్రభాతవార్త :*



రైతులు వ్యవసాయ విద్యుత్‌సరఫరాలో ఎటువంటి సమస్యలు వచ్చినా తమకుసమాచారం అందించాలని ఏఈ నాగేందర్ తెలిపారు. మండలకేంద్రంలో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భగా వ్యవసాయ క్షేత్రాలలో పర్యటించిన అనంతరం ఏఈ మాట్లాడుతూ వర్షాకాలంలో కరెంటు వాడకంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడు రైతులు సొంత మరమ్మతు పనులు చేయకుండా విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం అందించి సేవలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఏఈ మణిదీప్, ఎస్ఎలె అజీజ్, ఎస్ఎల్ఐ ఆనందం, ఎల్ఎం శ్రీనివాస్‌రెడ్డి, జేఎల్ఎం ఆంజనేయులు,కుమార్, రైతులు పుప్పాల కనకయ్య, రాంరెడ్డి, రమేష్, నర్సింహులు పాల్గొన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

*పాలకుర్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, బైరు భార్గవ్, కమ్మగాని నాగయ్య, కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఫర్నీచర్ విరాళంగా అందచేసిన జంగిటి

*బచ్చన్నపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలకు ఫర్నీచర్‌ను విరాళంగా కాంగ్రెస్‌పార్టీ నాయకుడు జంగిటి విద్యానాథ్ అందచేశారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గురువారం విద్యానాథ్‌కు సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లారెడ్డి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చల్లా సంతోష్‌రెడ్డి, జంగిటి రమేష్, కాయిత వినయ్, బండారి భాస్కర్, కొమ్ము శ్రీధర్, పాఠశాల చైర్మన్ రాంచారి, బాలనర్సింహా, నాగరాజు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య ధినోత్సవ వేడుకలు

### ముగ్గురు అధికారులకు ప్రతాభా పురస్కారం

*మంగపేట ఆగస్టు15, ప్రభాతవార్త*



మంగపేట మండలంలో 78వ స్వాతంత్ర్య ధినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్ధార్ కార్యాలయంలో బైరి వీరస్వామి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ టీవీఆర్ సూరి, ఎంపిడిఓ కార్యాలయంలో ప్రత్యేకాధికారి తుల రవి, రైతు వేధిలో వ్యవసాయాధికారి చేరాలు, అటవీశాఖ కార్యాలయంలో షకీల్ పాషా, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వీరేందర్, మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైశాలి, కమలాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి జంపాల అరుణ్, మంగపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి బోట సురేష్, హెచ్ఎం మేనక, కమలాపురంలో శ్రీనివాస్, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, పోస్ట్ ఆఫీసుల్లో, పాఠశాలల్లో గ్రామ కార్యాలయల్లో, పాఠశాలల్లో, స్వచ్ఛంధ సేవా కార్యాలయాల్లో, కమలాపురం బిల్ట్ వద్ద రాధా స్టీల్స్ ఆధ్వర్యంలో సీతక్క యువసేన మండల అధ్యక్షులు శిద్దాబత్తుల జగదీష్ జెండావిష్కరణ చేశారు.మంగపేట మండలంలోని ముగ్గురు అధికారులకు ప్రతిభా పురస్కారం అందుకున్నారు. మంగపేట డిప్యూటీ తహశీల్థార్ జబ్బారు మల్లేశ్వర్‌రావు, ఎంపీడిఓ బెహర శ్రీకాంత్, కమలాపురం గ్రామ పంచాయతీ జంపాల అరుణ ్ వీరిని ఉత్తమ అధికారులుగా ఎంపిక చేయడంతో వారికి ములుగు జిల్లా కేంద్రంలో మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రతిభా పురష్కారాన్ని అందుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ సంబందిత అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## స్వతంత్ర వేడుకల్లో భవన నిర్మాణ కార్మికులు

*భీమదేవరపల్లి, ఆగష్టు 15, ప్రభతవార్త :*



భారతదేశ 78వ స్వతంత్ర వేడుకులు భవన నిర్మాణ కార్మికులు ఘనంగా నిర్వహించారు. గురువారం రోజున భవన నిర్మాణ కార్మికులు ఏర్పాటు చేసిన స్వతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా బిఎన్‌కేఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యం అశోక్ జిల్లా కార్యదర్శి మాడుగుల యాదగిరి మాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి జాతీయ గీతలాలపన చేసి అనంతరం మిఠాయి పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, ఏదులాపురం మొగిలి, ఏదులాపురం సంపత్, ఏదులాపురం సదానందం రవి, శ్రీను సాగార్ రామస్వామి, బొందయ్య లక్షపతి, దాట్ల రాజు, దాట్ల అనిల్, అమరేందర్ రమేష్, రవి, సదానందం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

*భీమదేవరపల్లి, ఆగష్టు 15, ప్రభాతవార్త :*

ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయితీలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ నిర్వహించారు. గురువారం రోజున మండల పరిధి గ్రామాలలో 80 కొత్త జంటలకు ఒక జంటకు లక్ష రూపాయలు కళ్యాణ లక్ష్మి చెక్ మండల అధికారులు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐరాజు మాజీ వైస్ ఎం.పీపీ ఏప్రజా మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు, ఆదరి రవీందర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి, పూర్ణచందర్, తదితర లబ్ధిదారుల గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*పరకాల, ఆగస్టు 15, ప్రభాతవార్త*



బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది సమరయోధులు ఎంతో మంది జీవితాలను స్వాతంత్ర్యం కోసం అంకితం చేశారని బుధవారం మనం స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను పొందుతున్నామంటే అది మహనీయుల త్యాగ ఫలితమే అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది సమరయోధులు ఎంతో మంది జీవితాలను స్వాతంత్ర్యం కోసం అఖితం చేశారని మనం స్వేచ్ఛే సాతంత్రాలను పొందుతున్నామంటే అది మహనీయుల త్యాగ ఫలితమే అని ఆయన అన్నారు. గడిచిన 77 సంవత్సరాల్లో భారతదేశం అన్ని రంగాలలో వెనుకబడి పోతుందని దానికి గల కారనం స్వతంత్ర్య సమరయోధుల స్పూర్తని నేటి యువతరం మర్చిపోవడమేనని ఆయన గుర్తు చేశారు. నేటి యువతరానికి సామాజిక స్పృహ లేకుండా పోతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉందని ప్రజాపాలనతో ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం ముందుండి ఆదుకుంటుందని ఆనాటి కనీస సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు అందకుండా కేవలం కుటుంబ పాలనలో దోచుకొని దాచుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్యకర్తలను కాపాడుకుకొని పేద మధ్యతరగతి కుటుంబాలను ఇబ్బందులకు గురి చేసినటువంటి ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం ఆనాడు జరిగింది. వారు చేసినటువంటి అప్పుల ఊబిలో రాష్ట్రం కొట్టుమిట్టాడుతుంటే ముఖ్యమంత్రి రైతు సంక్షేమమే ద్యేయంగా రైతుల కోసం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫిని చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందన్నారు. రైతు రుణమాఫీ చేస్తానని వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్‌గాంధీ ప్రకటించిన విధంగా రునమాఫీని చేయడం రైతులు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో మరింత ప్రజలకు ప్రజా సంక్షేమం ఫలాలు పేద బడుగు మధ్యతరగతి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, రూరల్ మండల అధ్యక్షులు దేవేందర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి పాడి కల్పన ప్రతాప్‌రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు కొలుగురి రాజేశ్వరరావు, మాజీ ఎంపిపి రామ్మూర్తి, ఎండి రంజాన్‌అలీ, బ్యాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, కౌన్సిలర్లు లావణ్య రమేష్, ఒంటేరు సారయ్య, నల్లెల్ల జ్యోతి అనిల్, మడికొండ సంపత్, ఏకు రాజు, పబ్బ శ్రీనివాస్, చందుపట్ల రాజిరెడ్డి, వేణు, ఒంటేరు శ్రావణ్, మహిళ్యా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ, లక్కం వసంత, శంకర్, బొమ్మగంటి చంద్రమౌళి, మేరుగు శ్రీనివాస్, ఎండి బాబాఅలీ, రజినీకాంత్, రాజేష్, చంగల్ మోహన్, జెమిని, చెరుపల్లి మొగిళి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న పిహెచ్‌సీ ఈవో

*పరకాల, ఆగస్టు 15, ప్రభాతవార్త*

మండలంలోని రాయపర్తి పిహెచ్‌సీ ఈవో రాజ్‌కుమార్ విధి నిర్వాహణలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డుకు ఎంపిక కావడంతో గురువారం హనుమకొండ ఫరేడ్ గ్రౌండ్లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, రాష్ట్రమంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ విధి నిర్వాహణలో పట్టుదలతో పనిచేసిన అధికారులను గుర్తించి ఉత్తమ అవార్డులు ఇవ్వడం గర్వంగా ఉందని అన్నారు. తమ అవార్డు పొందేందుకు సహకరించిన డిఎంహెచ్‌వో, మెడికల్ ఆఫీసర్ స్వాతి, ఫారా మెడికల్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉత్తమ అవార్డు పొందిన రాజ్‌కుమార్‌ను అభినందించారు.



# కాసులు కురిపిస్తున్న కలప వ్యాపారం

**-పత్తాలేని అటవీ, రెవెన్యూ అధికారులు**

*పరకాల- ప్రభాతవార్త:*

అటవీ, రెవెన్యూ శాఖ అధికారుల పట్టింపులేని తనం... వారి నిఘా వైఫల్యాల అక్రమార్కులకు వరంగా మారుతోంది. పరకాల డివిజన్ పరిధిలోని గ్రామాల నుంచి కలప అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. పగలంతా చెట్లు నరికి పొదల్లో నిల్వ చేయడం, రాత్రి వేళల్లో ట్రాక్టర్లలో నింపి ఇతర ప్రాంతాలకు తరలించడం షరా మామూలుగా మారింది. రెవెన్యూ అటవీశాఖ అధికారుల నిఘా లోపం కారణంగా ఈ వ్యాపారం మూడు పూలు ఆరు కాయలు అన్న చందంగా సాగుతూ వ్యాపారస్తులకు కాసులు కురిపిస్తుంది. ప్రతి రోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో కలప తరలుతోంది. ఓ వైపు గత ప్రభుత్వం హరితహారం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వనమహోత్సవం, స్వచ్ఛధనం- పచ్చధనం పేరిట ప్రతిష్టాత్మకంగా మొక్కల సంరక్షణకు నడూం బిగిస్తుంటే, మరోవైపు ధనార్జనే ద్యేయంగా కొందరు వ్యాపారులు చెట్లను నేల కూలుస్తున్నారు. ఇంత జరుగుతున్నా సబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడంపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి అక్రమార్కుల నుంచి అటవీ, రెవెన్యూ శాఖలకు ప్రతి నెలా మామూళ్లు ముడుతున్నట్లుగా స్థానికుల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమార్కులు మహావృక్షాలను సైతం రాత్రికి రాత్రే మానం చేస్తున్నా ఆ శాఖ అధికారులు మాత్రం



మిన్నుకుండి పోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**-కొత్త దందాకు తెర....**

పరకాలలో కలప వ్యాపారులు కొత్త దందాకు తెరలేపారు. తెల్లవారు జామునే యంత్రాలతో చట్లను నేటమట్టం చేసి దుంగలుగా మార్చి రహస్య ప్రాంతాల్లో నిల్వ చేస్తున్నారు. అనంతరం ట్రాక్టర్లతో ప్లాస్టిక్ కవర్ కప్పి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. కలప అక్రమ రవాణాకు వినియోగించే వాహనాలకు నెంబర్ ప్లేట్లు కనిపించకుండా జాగ్రత్త పడుతున్నారు. అదే సమయంలో అధికారులు ఎవరొచ్చినా తెలిసేలా రహదారి పక్కన కొందరు వ్యాపారులే గస్తీ తిరుగుతూ కాలపా ఉండటం గమనార్హం.

**-పేరుకే అనుమతి....**

గ్రామాల్లోని రైతుల పొలాలు పొలం గట్లపై దశాబ్దాలుగా ఉన్న చెట్లను సైతం వీరు వదలడం లేదు. ఎంత భారీ వృక్షమైనా అనుమతులు లేవనే సాకుతో వారి నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి వేలు, లక్షల్లో సంపాదిస్తున్నారు. రైతులు చెట్లు అమ్మడానికి ఇష్టపడకపోతే మళ్లీ మళ్లీ వారి వెంట పడి కొనుగోలు చేస్తున్నారు. ఇదివరకు తీసుకున్న అనుమతులను చూపుతూ కలప రవాణాను కొనసాగిస్తున్నారు.

**-నిబంధనలు బేఖాతరు....**

పొలాల గట్లపై ఉన్న చెట్టు అయినా కొట్టాలంటే తప్పక అనుమతి పొందాలి. ఒక్కో చెట్టుకు రూ. 500 వరకు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. చెట్టు నరికివేతకు సంబంధించిన ఫోటో, షాకుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. ఒక వేళ చెట్టు చనిపోయి మనుషుల ప్రాణాలకు ప్రమాదకరంగా మారినప్పుడు, లేదా వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగినప్పుడు మాత్రమే కొట్టేందుకు అంగీకారం ఇవ్వాల్సి ఉంటుంది. అటవీశాఖ నుంచి కూడా ఈ మేరకు దృవపత్రం.పొందాలి. అనంతరం అటవీశాఖ, గ్రామ రెవెన్యూ అధికారి సమక్షంలో ఆ చెట్టు నరికివేత ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుంది. నిబంధనలు ఎవరు అమలు చేయడం లేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యావ్యసాయేతర భూముల్లో చెట్లను కొట్టడానికి కూడా అనుమతి లేదు. అనుమతి లేకుండా చెట్లు నరికితే అందుకు ఉపయోగించిన పరికరాలు, వాహనాలు, చరాస్తిని సైతం స్వాధీనం చేసుకోవాలన్న నిబంధన ఉంది. ఆ చెట్టు విలువకు 2 రెట్లు తగ్గకుండా 5 రెట్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉన్నా ఎక్కడా జరగడం లేదు. పరిణామాన్ని బట్టి కట్టెల మిషన్లు, ఇటుక బట్టీలకు తరళించే సొమ్ము చేసుకుంటున్నారు. ట్రాక్టర్ కట్టెలు రూ. 10వేలకు విక్రయిస్తున్నట్లు సమాచారం. ప్రతి రోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో కలపను తరళిస్తున్నారు.

# వైభవోపేతంగా పోచమ్మబోనాలు

*సంగెం, ఆగస్టు 15,ప్రభాతవార్త*

ఈ భూమండలంలో సృష్టికి మూలమైన సకల శక్తి స్వరూపిణి ఈ భూమండలంలోని నివసిస్తున్న మానవ భక్తజనానికి వివిధ రూపాంతరాల్లో అవతారం ఎత్తి లక్ష్మీదేవిగా మొదలుకొని సరస్వతిదేవిగా మహాంకాలి దేవిగా, రేణుఎల్లమ్మ, కనకదుర్గా ఇంకా ఎన్నో రూపాల్లో అవతారం ఎత్తి ఈ మండలంలోని భక్త జనావలితో పూజలు అందుకుంటుంది. ఈ నేపథ్యంతోనే ప్రతి సంవత్సరంలో వచ్చే ఆశాడ మాసం శ్రావణమాసంలో తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగ నిర్వాహిస్తారు. రాష్ట్రంలో ఈ రెండుమాసాల్లో అనగా ఆశాడ మాసంలో హైదరాబాద్‌లో బోనాల పండుగ నిర్వహిస్తారు. మరికొన్ని ప్రాంతాల్లో శ్రావణమాసంలో పోచమ్మతల్లి బోనాలను నిర్వహిస్తారు. ఇందులో భాగంగానే వరంగల్ జిల్లాలో శ్రావణమాసంలో పోచమ్మబోనాల పండుగను ఆదివారం, బుదవారం రోజుల్లో జరుపుకుంటారు. ఈ నేపథ్యంలోనే సంగెం మండలంలోని గవిచర్ల, తీగరాజుపల్లి, శాపూర్, లోహిత, రాంచంద్రాపురం ఆయా పలు గ్రామాల్లో అత్యంత వైభవోపేతంగా పోచమ్మతల్లి బోనాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. స్త్రీలు వేకువ జామునే లేచి తమ తమ ఇల్లను శుద్ధీకరణ చేసి భోనాలకు కావాల్సిన సామాగ్రిని తెచ్చుకొని, బోనానికి కావాల్సిన కొత్తకుండను కడిగి దానిని ఎంతో అందంగా అలంకరించి పోచమ్మతల్లికి సమర్పించే నేవైద్యం అనగా బియ్యం, పాలు, బెల్లం, పప్పువక్కలు, మరికొందరు వారి వారి ఆనవాయితీ తీరును బట్టి బియ్యం పసుపు, పప్పువక్కలు, అమ్మవారికి కావాల్సిన బెల్లం, బూరెలు, నైవేద్యం వండి పెరుగుతో అమ్మవారికి శ్రేష్టమైన ఆకుల్లో నైవేద్యం సమర్పించి చీర శారలతో మొక్కులు చెల్లించారు. మరికొంత మంది భక్తులు వారు మొక్కుకున్న ప్రకారంగా వెయ్యి కండ్ల బోనం కల్లు కావడితో మొక్కులు చెల్లించి పోచమ్మతల్లి మా గ్రామాన్ని చల్లగా కాపాడాలని, ఎలాంటి అంటువ్యాదులు ప్రభలకుండా రోగాలు రాకుండా చూడాలని భక్తులు ఆతల్లిని స్మరించుకున్నారు. అమ్మవారి వద్దకు బోనాలను చెల్లించేందుకు వెళుతున్న ఈ క్రమంలో డప్పుల వాయిద్యాలు, శివసత్తుల పూనకాలు, బోనం ఎత్తిపైనే వదిలిపెట్టి లయబద్ధమైన డప్పు చప్పుల్లకు అనుగుణంగా అమ్మవారిని స్మరిస్తూ పూనకాలు పూనుతు ఒల్లు గుగూలు పరిచే విధంగా అమ్మవారు పలుకుతున్నట్లుగా భవిష్యవాణి చెబుతూ అత్యంత వైభవోపేతంగా పోచమ్మ ఆలయాల వద్దకు చేరుకొని పోచమ్మతల్లికి మొక్కులు చెల్లించారు. ఈ బోనాల ఉత్సవాల్లో సంగెం మండల మాజీ జడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిపి కళావతి, మాజీ సర్పంచ్‌లు కరుజుగుట్ట రమ గోపాల్, రంగరాజు నాగమణి నర్సింహస్వామి, దొనికల రమ శ్రీనివాస్, మాజీ ఎంపిపి చొల్లేటి వీరాచారి, నాయకులు సోమిడి అంజన్‌రావు, రంగరాజు శ్యామ్‌సుందర్‌పటేల్, కందకట్ల నరహరి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కరుజుగుట్ట రమ రాంబాబు, ప్రవీణ్, రంగరాజు అశోక్, రంగరాజు కిరణ్, ప్రమోద్, కందికొండ వెంకన్న, ఇటుకాల సుమన్, గుండ అభిలాష్, రంగరాజు మహేష్‌చంద్ర, నాంపల్లి రాంబాబు, వివిధ పార్టీల నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ

*పరకాల, ఆగస్టు 15, ప్రభాతవార్త*

పరకాల మండలం మల్లక్కపేట గ్రామంలో పరకాల పట్టణంలో ఇటీవల మృతిచెందిన వాడికారి బాలాజీ, మిరుపాల వెంకట్‌రావు కుటుంబాలను పరకాల మాజీ శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మల్లక్కపేట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్



నాయకులు దేవరకొండ రాజశేఖర్‌ను, చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ప్రభుత్వ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని, కంటికి రెప్ప లా కాపాడుకుంటానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.